# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
24-6-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 94

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## జనసేనలోకి ఆ ముగ్గురు?!

వైసిపి మహిళా మాజీ మంత్రుల చేరికకు రంగం సిద్ధం

గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన పవన్





జనసేనలో చేరికలకు రంగం సిద్ధం అవుతోంది. పవన్ కళ్యాణ్ ఈ చేరికల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. 14 మంది నేతలతో కూడిన ఈ కమిటీ జనసేనలో చేరే నాయకుల విషయంలో నిర్ణయం తీసుకోనుంది. ప్రధానంగా జనసేనలోకి వైసీపీ మహిళా నేతలను తెచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం.



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎటువంటి వివాదాస్పద ముద్ర లేని మహిళా నేతలను తీసుకొచ్చేందుకు ఈ కమిటీ ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఈ విషయంలో పావులు కదుపుతున్నట్లు సమాచారం.

**వంగా గీత..**

జనసేనలో చేరే మహిళా నేతల్లో వంగా గీత పేరు ప్రముఖంగా

3లో

## 'మెట్రో' సమస్య కొలిక్కి!

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ముందడుగు

కన్సల్టెంట్ గా ఎస్బిఐ సంస్థ

కేంద్రమంత్రులతో సిఎం రేవంత్ చర్చలు ఫలప్రదం

ఖట్టర్ నివాసంలో కిషన్ రెడ్డితో కలసి భేటీ

మెట్రో రైలుపై చర్చల్లో కీలక పురోగతి



హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు విస్తరణ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఒక కీలక ముందడుగు వేసాయి. మెట్రో ప్రాజెక్టు సమగ్ర వ్యాల్యుయేషన్ చేపట్టేందుకు, విస్తరణ సాధ్యసాధ్యాలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు ప్రముఖ ఆర్థిక సలహా సంస్థ ఎస్బిఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ ను అధికారిక కన్సల్టెంట్ గా నియమించారు.. దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర మంత్రులు మనోహర్లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న ఉన్నత స్థాయి ఉమ్మడి సమావేశంలో ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారు.

3లో



**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్**

హైదరాబాద్ మెట్రో ఫేజ్1 స్వాధీన ప్రక్రియతో పాటు ప్రతిష్టాత్మక మెట్రో ఫేజ్-2 విస్తరణ ప్రణాళికపై ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు.

**లోతైన అధ్యయనం..**

మెట్రో ప్రాజెక్టులపై ఎస్బిఐ క్యాప్స్ సంస్థ కీలక సాంకేతిక, ఆర్థిక అంశాలపై లోతైన అధ్యయనం చేయనుంది. ముఖ్యంగా ఫేజ్-1

## గద్దర్‌తో అనుబంధం అది!


మరోసారి గుర్తు చేసిన పవన్

ప్రజా గాయకుడితో ఆగస్టిన్ తో కలిసిన ఫోటో తో పోస్ట్

తెలంగాణలో మరోసారి హాట్ టాపిక్



2లో



## మరోసారి మహిళా రిజర్వేషన్ బిల్లు!

ముసాయిదా బిల్లుతో కేంద్ర ప్రభుత్వం రెడీ

వచ్చే నెలలో రాజకీయ సంచలనమే

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్

మరోసారి మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ముంగిటకు రానుందా? నియోజకవర్గాల పునర్విభజన బిల్లు సైతం ప్రవేశపెట్టనున్నారా?

2లో



కిన్నెర కళాకారుడు మొగిలయ్యకు

## దక్కని ఇంటి స్థలం!

పద్మశ్రీ రావడంతో 600 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించిన కేసీఆర్ సర్కార్

ఇప్పటికీ అందని పట్టా

కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న కళాకారుడు



జగన్‌పై కమ్మ నేతల

## ఆగ్రహం!

రాజకీయంగా ప్రాధాన్యత లేదని కీనుక

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఖమ్మం నేతలు పెద్దగా కనిపించడం లేదు. అయితే తమకు ఎటువంటి రాజకీయ



## బాసర సరస్వతీ ఆలయంలో చోరీ

కాళీమాత ఆలయంలో వెండి కిరీటం చోరీ

సిసి కెమెరాలపై బట్టలు కప్పి చీరికి పాల్పడ్డట్లు గుర్తింపు

సమాచారం అందుకుని పరిశీలించిన

2లో

ఇందిరమ్మ రాజ్యమంటూ

## పేదల ఇళ్ల కూల్చివేత

పేదల ఇళ్లను లాక్కుంటున్న రెవెన్యూ మంత్రి

ఖమ్మం జర్నలిస్టులు ఏం పాపం చేశారు...వారికి ఇళ్లేవి

ఖమ్మం పర్యటనలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఇందిరమ్మ రాజ్యమంటూనే పేదల ఇళ్లు కూలగొడుతోందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా పేదలకు అండగా నిలిచి వాళ్లకు గూడు కట్టిస్తుందని తెలిపారు. రెవెన్యూ మంత్రి హయాంలో



3లో

## నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం

- హిందీ మనకు అసవరం లేదు
- తమిళం, ఇంగ్లీస్ సరిపోతుంది
- కుటుంబ పార్టీలకు తాము వ్యతిరేకం
- ప్రజలంతా తమ కుటుంబమనే భావనతో పాలన
- ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఇక్కడికి వచ్చా
- ప్రజల సంపూర్ణ మద్దతుతో అధికారం చేపట్టాం
- కరూర్ తొక్కిసలాట ఘటన మరచిపోలేని విషాదం
- అసెంబ్లీలో సిఎం విజయ్ కీలక ప్రసంగం

**చెన్నై, (క్రైమ్ మిర్రర్):** తమిళనాడు విద్యార్థుల్లో నీట్ అసమానతల్ని సృష్టిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అన్నారు. అసమానతలకు కారణమైన నీట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం



2లో

## వరుస తనిఖీలు చేసినా కానరాని మార్పులు

రెస్టారెంట్లలో అదే అపరిశుభ్రత..

ఫ్రీజర్లలో కాలం చెల్లిన పదార్థాలు

కంచి కేఫ్, కోడికూర చిట్టిగారెకు నోటీసులు





## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం

80కి పైగా అంశాలకు గ్రీన్ సిగ్నల్.. వివిధ ప్రాంతాల్లో పెట్టుబడులకు పెద్దపీట

పరిశ్రమలు, ఐటీ,పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లకు ప్రాధాన్యం

రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన

ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన

జ్యుడిషియల్ అకాడమీ నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయం

అమరావతిలో ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు

2లో




# మరోసారి మహిళా రిజర్వేషన్ బిల్లు!

అందుకు తగ్గట్టు ఏర్పాట్లు జరుగుతున్నాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ బిల్లును మరోసారి తెచ్చి ఆమోదించుకోవాలని తెరవెనుక కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు డి లిమిటేషన్ బిల్లుకు సంబంధించి సీట్ల పెంపు లాంటి కీలక అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ.. సరికొత్త ముసాయిదాతో రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో ఇప్పుడున్న పార్లమెంటు స్థానాలు, అసెంబ్లీ సీట్లను ఏకంగా 50% పెంచే ఆలోచనలో మోడీ సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కచ్చితంగా ఈ రెండు బిల్లులు పార్లమెంటులో పాస్ కావడం ఖాయమని తేలిపోయింది.

**వీగిపోయిన బిల్లు..**

ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. 131 వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు వ్యతిరేకించడంతో అది వీగిపోయింది. అయితే తమిళనాడు, బెంగాల్ ఎన్నికల తర్వాత విపక్షాల బలం తగ్గింది. అందుకే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. మరింత పకడ్బందీగా 133వ రాజ్యాంగ సవరణ తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. ముఖ్యంగా సీట్ల పునర్విభజన సమయంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి వస్తున్న అభ్యంతరాలకు చెక్ పెట్టేలా ఈ కొత్త ముసాయిదాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ స్థానాల పెంపు వల్ల జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తిని 1971 జనాభా లెక్కల ఆధారంగానే కొనసాగించాలని కేంద్రం భావిస్తోంది. అదే సమయంలో ఒక రాష్ట్రం పరిధిలో నియోజకవర్గాల సరిహద్దుల మార్పునకు మాత్రం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోబోతోంది.

**పకడ్బందీగా అడుగులు..**

అయితే ఒకసారి లోక్సభ లో వీగిపోవడంతో కేంద్ర ప్రభుత్వానికి షాక్ తగిలినట్లు అయింది. అందుకే ఈసారి పగడ్బందీగా అడుగులు వేస్తోంది కేంద్ర ప్రభుత్వం. వీలైనంతవరకు దేశంలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తీసుకొని ఏకాభిప్రాయంతో ముందుకెళ్లాలని చూస్తోంది. మరోవైపు బెంగాల్లో మారిన రాజకీయ పరిస్థితులు ఎన్డీఏకు వరంగా మారాయి. అక్కడ టీఎంసీ పార్లమెంటరీ పార్టీ పూర్తిగా కనుమరుగయ్యింది. ఆ పార్టీకి చెందిన 20 మంది ఎంపీలు ఒక ప్రత్యేక శిబిరంగా ఏర్పడి ఎన్డీఏకు మద్దతు తెలుపుతున్నారు. మహారాష్ట్రలో శివసేన ఎంపీలు సైతం ఎండీఏ గూటికి చేరారు. తమిళనాడులో స్టాలిన్ మనసు కూడా మారుతోంది. ఒడిస్సాలో కూడా ఎన్డీఏ మరింత బలపడుతోంది. అందుకే ఈ రెండు బిల్లుల విషయంలో కేంద్ర ప్రభుత్వం మరోసారి గట్టిగానే కసరత్తు చేస్తోంది. లోక్ సభలో సంఖ్యాబలం తగినంతగా దక్కుతుందని భావించిన మరుక్షణం ఈ రెండు బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదం పొందేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి వ్యూహంతో ఉన్నట్లు అర్థమవుతోంది. అయితే జూలైలోనే ఈ కీలక పరిణామం జరగనున్నట్లు ప్రచారం నడుస్తోంది. అదే జరిగితే దేశ రాజకీయాల్లో ఒక సంచలనం నమోదు అవుతుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# కిన్నెర కళాకారుడు మొగిలయ్యకు దక్కని ఇంటి స్థలం!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** అవార్డులు, సత్కారాలు బువ్వ పెట్టవని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ప్రముఖ కళాకారుడు కిన్నెర మొగులయ్య. పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న ఆయన ఇప్పుడు తనకు ప్రభుత్వం కేటాయించిన భూమి కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాడు. 12మెట్ల కిన్నెర గానంతో ప్రదర్శనలు ఇచ్చి.. ప్రముఖ కళాకారుడుగా గుర్తింపు సాధించి.. రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్నాడు మొగిలయ్య. అతని జీవిత చరిత్రను పాఠ్యాంశంగా మార్చినా.. ఆయన జీవితం మాత్రం మారడం లేదు. ఆయన గోడును పట్టించుకున్న వారు కూడా లేరు. పద్మశ్రీ అవార్డు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సత్కరించి.. అందించిన 600 గజాల ఇంటి స్థలం కోసం ఆయన పెద్ద యుద్ధమే చేస్తున్నారు. అయినా సరే ఆయనకు ఫలితం లేకుండా పోతోంది. తెలంగాణ ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

**కోర్టుల చుట్టూ తిరుగుతూ..**

గత రెండేళ్లుగా ప్రభుత్వం తనకు ఇచ్చిన భూమికి పట్టా దక్కక.. కుటుంబ సభ్యుల నుంచి ఎదురయ్యే అవమానాలు భరించలేకపోతున్నానని పద్మశ్రీ అవార్డు



గ్రహీత, కిన్నెర వాయిద్య కళాకారుడు దర్శనం మొగిలయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గత రెండేళ్లుగా భూమి పట్టా కోసం కోర్టులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేకపోయిందని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తనకు పద్మశ్రీ అవార్డు వచ్చిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తుర్కయాంజల్ పరిధిలోని కంట్లూరులో 600 గజాల నివాస స్థలాన్ని కేటాయించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆ నివాస స్థలానికి సంబంధించి జీవో కాపీ అందించారు మొగలియ్యకు. అయితే ఆ భూమిపై ఎవరో కోర్టుకు వెళ్లడంతో వివాదం నడుస్తోంది. దీంతో మొగలయ్య కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. అయితే తిరిగి తిరిగి వేసారి పోయానని.. కుటుంబ సభ్యులు సైతం పద్మశ్రీ అవార్డులు కడుపు నింపవని నిందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివాదాస్పద భూమి కావడంతో కోర్టు ఫీజులు కూడా భరించలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మొగిలయ్య.

**ఆర్డీవో కార్యాలయంలో మొర..**

తనకు ప్రభుత్వం అందించిన భూమిని స్వాధీన పరచాలని కోరుతూ సోమవారం ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కార్యాలయంలో విన్నవించారు మొగలయ్య. అయితే ఆయన సమస్యను ఆర్డిఓ అనంతరెడ్డి విన్నారు. న్యాయవాదిని పెట్టి సాయం చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు హయత్ నగర్ తహసిల్దార్ ను కలవడంతో ఆమె సైతం ధైర్యం చెప్పారు. కానీ పట్టా మాత్రం కాలేదు మొగిలయ్యకు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆ పట్టా భూమిని తన నలుగురు పిల్లలకు పంచి ఇవ్వాలని ఉందని.. పట్టా కాకపోవడంతో ఇంట్లో పిల్లలు, కోడళ్ళు తిడుతున్నారని.. నీ పద్మశ్రీ ఏంది? నీ పేరు ఏంది? అని అనుమానిస్తున్నారని ఎమోషనల్ అయ్యారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని మొగిలయ్య కోరుతున్నారు.

# జగన్‌పై కమ్మ నేతల ఆగ్రహం!

ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న బాధ వారిలో కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డిని అండగా నిలిచిన కమ్మ నేతలకు ఆ స్థాయిలో మాత్రం ఆయన గుర్తింపు ఇవ్వలేదు. దీంతో వారంతా వ్యూహాత్మక సైలెంట్ పాటిస్తున్నట్లు స్పష్టమవుతోంది. వైసీపీలో ఓ పదిమంది నేతల వరకు కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. కానీ అందులో ఒక్క కొడాలి నాని కి మాత్రమే మంత్రి పదవి ఇచ్చారు. అదికూడా రెండున్నర ఏళ్ళు మాత్రమే. విస్తరణలో భాగంగా కొడాలి నాని కి పదవి తొలగించినా.. ఆయన స్థానంలో కమ్మ సామాజిక వర్గం నేతకు ఛాన్స్ ఇవ్వలేదు జగన్. ఇప్పుడు కూడా కాపులతో పాటు రెడ్డి సామాజిక వర్గం వారికి అగ్రతాంబూలం ఇస్తున్నారు. దీంతో జగన్ వెంట నడిచిన కమ్మ నేతలు ఇప్పుడు వ్యూహాత్మక సైలెన్స్ పాటిస్తున్నట్లు తెలుస్తోంది.

**తలశిల రఘురాం కుదక్కని గుర్తింపు..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న కమ్మనేతల్లో తలసీల రఘురాం ఒకరు. జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాల సమన్వయకర్తగా ఆయన ఉండేవారు. పార్టీ ఆవిర్భావం నుంచి సమన్వయకర్త బాధ్యతగా చూస్తూ వస్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తలసిల రఘురాం కు మంచి అవకాశం ఇస్తారని భావించారు. కానీ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఒక్క ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. మిగతా విషయాల్లో ఆయనకు రాజకీయ ప్రాధాన్యత దక్కలేదన్న అభిప్రాయం కమ్మ సామాజిక వర్గంలో ఉంది. శాసన మండలిలో ప్రతిపక్ష నేత హోదా పదవి కోరుకున్నారు రఘురాం. కానీ ఆ పదవిని బొత్సకు ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయినా సరే పార్టీలో సైలెంట్ గా తన పని తాను చేసుకుంటున్నారు రఘురాం. కానీ చేసిన సేవకు తగిన గుర్తింపు లేదన్న బాధతో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది.


**రెండున్నర ఏళ్ల మంత్రిగా కొడాలి నాని..**

మరోవైపు కొడాలి నాని సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతూ వస్తున్నారు. 2009లో తెలుగుదేశం పార్టీ తరపున గెలిచిన ఆయన ఆ పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. ఆయనను ఎంతలా వాడుకోవాలో జగన్మోహన్ రెడ్డి అంతలా వాడుకున్నారు. చంద్రబాబుతో పాటు లోకేష్ ను తిట్టే బాధ్యత అప్పగించారు. అయితే 2019లో నాని గెలవడమే కాదు వైసీపీ అధికారంలోకి రావడంతో మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కానీ ఐదేళ్లు కొనసాగింపు లభించలేదు. రెండున్నర ఏళ్లకే మాజీ అయ్యారు కొడాలి నాని. పోనీ నానిని తీసిన తర్వాత కమ్మ సామాజిక వర్గం వారికి ఛాన్స్ ఇవ్వలేదు మంత్రివర్గంలో. ఆ స్థానం ఆశించారు వసంత కృష్ణ ప్రసాద్. జగన్ మొండి చేయి చూపడంతో ఆయన మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరిపోయారు.

**ఇబ్బందులే అధికం..**

వల్లభనేని వంశీ మోహన్ అయితే తెలుగుదేశం నుంచి గెలిచి వైసీపీలో చేరారు. ఆయనతో చంద్రబాబుతో పాటు లోకేష్ ను ఎంతలా తిట్టించాలో అంతలా తిట్టించారు. కానీ వైసీపీలో చేరిన తర్వాత కీలక పదవి ఇవ్వలేదు. మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత మూల్యం చెల్లించుకున్నారు వంశీ మోహన్. దాదాపు 120 రోజులకు పైగా జైల్లో గడిపారు. వీరే కాదు అబ్బయ్య చౌదరి, దేవినేని అవినాష్ లకు సైతం ఆశించిన స్థాయిలో రాజకీయ ప్రాధాన్యత కల్పించలేదు. అయితే ఇప్పుడు కాపు నేతలతో పాటు రెడ్డి సామాజిక వర్గం నేతలకు ప్రాధాన్యమిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. దీంతో కమ్మ సామాజిక వర్గం నేతలు వ్యూహాత్మక సైలెన్స్ పాటిస్తున్నారు. తమ విషయంలో జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని తప్పుపడుతున్నారు.

# గద్దర్‌తో అనుబంధం అది!



(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ప్రజా గాయకుడు గద్దర్ తో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఉన్న ప్రత్యేక అనుబంధం గురించి చెప్పనవసరం లేదు. గతంలో పలు సందర్భాల్లో గద్దర్ చెప్పుకొచ్చారు. మొన్ననే తెలంగాణ పరిణామాలతో పవన్ సైతం గద్దర్ పై తనకున్న అభిప్రాయాన్ని బయటపెట్టారు. దీనిపై తెలంగాణ వాదులతో పాటు గద్దర్ కుటుంబ సభ్యులు కూడా స్పందించారు. ఇటువంటి తరుణంలో పవన్ కళ్యాణ్ మరోసారి ఓ పాత ఫోటోతో సోషల్ మీడియాలో పెట్టిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అంశం గురించి చర్చించే సమయంలో ప్రజా గాయకుడు గద్దర్, అగస్టీన్ తో దిగిన ఫోటో అంటూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అంతటితో ఆగకుండా తాను ట్వీట్ చేసిన ఈ ఫోటో గురించి చాలా మందికి ఆసక్తి ఉందని.. ఈ ఫోటో, తెలంగాణ ఉద్యమం, సామాజిక తెలంగాణ ఆలోచన చుట్టూ జరిగిన లోతైన సంభాషణలకు సంబంధించిన ఒకప్పటి జ్ఞాపకాలను తిరిగి గుర్తుచేస్తోందన్నారు పవన్ కళ్యాణ్. ఆ రోజుల్లో బహుజన ఆలోచన, సామాజిక న్యాయం, అన్నగారిన వర్గాల రాజకీయ సాధికారత అనే అంశాలపై చర్చలు జరిగేవి అని గుర్తు చేశారు. అయితే పవన్ కళ్యాణ్ ఈ విషయాలన్నీ ఇప్పుడు గుర్తు చేయడం హాట్ టాపిక్ అవుతోంది.

**అప్పటి ఫోటో ఇది..**

ప్రజారాజ్యం పార్టీ సమయంలో.. పవన్ కళ్యాణ్ తన తండ్రి కొణిదల వెంకట్రావు మరణానంతరం గద్దర్ తో పాటు అగస్టీన్ ఇంటికి వచ్చినప్పుడు తీసుకున్న ఫోటోగా గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా సామాజిక మార్పు, సమానత్వం, సామాజిక న్యాయాన్ని రాజకీయ శక్తిగా మార్చాలని ఆకాంక్షలతో అప్పట్లో ఈ సంభాషణలు సాగాయని గుర్తు చేసుకున్నారు. ఈ ఫోటో ఒక మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయిందని చెప్పుకొచ్చారు. ఇటీవల తెలంగాణలో జరిగిన రాజకీయ పరిణామాల గురించి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్ వరుసగా ఈ ట్వీట్లు చేస్తున్నారు. తెలంగాణ పై తన స్టాండ్ ఏంటో అందరికంటే ముందే చెప్పానంటూ ఓ పాత వీడియోను ట్రీట్ చేసిన సంగతి తెలిసిందే. 2009లో తాను ప్రజారాజ్యం పార్టీ అనుబంధ విభాగం యువరాజ్యం అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే గద్దర్తో కలిసి ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సభలో పాల్గొన్న విషయాన్ని పవన్ గుర్తు చేశారు. తాను అప్పట్లోనే సామాజిక తెలంగాణ కోసం పిలుపునిచ్చిన విషయాన్ని కూడా గుర్తు చేశారు పవన్.

**మరోసారి టార్గెట్ తప్పదా..**

అయితే ఇప్పుడు ఇద్దరు తెలంగాణ ప్రముఖులతో తన అనుబంధాన్ని గుర్తు చేయడం ద్వారా మరోసారి పవన్ కళ్యాణ్ ను తెలంగాణ వాదులు టార్గెట్ చేసుకునే అవకాశం ఉంది. మొన్ననే గద్దర్ కుమార్తె పవన్ పై వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఒకవైపు కవితతో పాటు మరోవైపు కాంగ్రెస్ పార్టీ నేతలు అదే పనిగా పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తున్నారు. పవన్ జనసేన తెలంగాణలో విస్తృతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలోనే ఇతర రాజకీయ పార్టీలకు ఆయన టార్గెట్ అవుతున్నారు. అయినా సరే పవన్ దూకుడుగా ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ కళాకారులతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు పవన్ కళ్యాణ్. దీనిపై తెలంగాణ నాయకులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# బాసర సరస్వతీ ఆలయంలో చోరీ

(మొదటి పేజీ తరువాయి)

నిర్మల్,జూన్23: బాసరలో కొలువుదీరిన జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో భారీ చోరీ జరిగింది. మొదటి అంతస్తులోని మహంకాళి అమ్మవారి ఆలయంలో తలుపు తాళాలు దొంగలు పగలకొట్టి అమ్మవారి వెండి కిరీటంతోపాటు హుండీని దొంగిలించారు. మంగళవారం తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకం చేసేందుకు దేవాలయంలోకి పురోహితులు వెళ్లారు. అమ్మవారి ఆలయంలో చోరీ జరిగిన విషయాన్ని వారు గుర్తించారు అనంతరం దేవస్థానం అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సరస్వతి అమ్మవారి ఆలయంలోని పై అంతస్తులో ఉన్న మహంకాళి అమ్మవారి వెండి కిరీటంతో పాటు హుండీని దుండగులు ఎత్తుకెళ్లారు. గర్భగుడి తాళాలు పగులగొట్టి మరీ ఈ దోపిడీకి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. మంగళవారం తెల్లవారుజామున సుప్రభాత సేవ, పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాస్ గుడికి వచ్చిన సందర్భంగా తాళాలు పగులగొట్టి ఉండటం గుర్తించాడు. వెంటనే ఈ విషయాన్ని ఆలయ భద్రతా సిబ్బందికి సమాచారం అందించారు. ఆలయ భద్రతా సిబ్బంది ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆలయ పూజారి చేత తలుపులు తెరిపించారు. ఆ సమయంలో అమ్మవారికి అలంకరించిన వెండి కిరీటంతో పాటు హుండీని అపహరించినట్లు పోలీసులు గుర్తించారు.కాగా, సీసీ కెమెరాలపై వస్త్రాలు కప్పి దొంగలు ఆలయంలోకి ప్రవేశించినట్లుగా పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. చోరీకి పాల్పడిన హుండీలో నుంచి డబ్బులు తీసుకుని, తర్వాత హుండీని వ్యాసగుడి సమీపంలో పడేసినట్లుగా పోలీసులు గుర్తించారు. బాసర ఆలయంలో చోరీ గురించి సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఘటనాస్థలిని పరిశీలించారు. చోరీ జరిగిన తీరు, సేకరించిన ప్రాథమిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీల పరిశీలన తదితర అంశాలపై అధికారులతో సమావేశమయ్యారు. కేసును అన్ని కోణాల్లో విచారించి నిందితులను త్వరితగతిన అరెస్టు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# వరుస తనిఖీలు చేసినా కానరాని మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: హైదరాబాద్ పరిధిలోని రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న రెండు ప్రముఖ రెస్టారెంట్లలో నిబంధనల ఉల్లంఘనలను, తీవ్రమైన లోపాలను గుర్తించి నోటీసులు జారీ చేశారు. పుప్పాలగూడలోని కంచి కేఫ్‌లో నిర్వహించిన తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. కిచెన్, స్టోర్ రూమ్ మధ్య ఓపెన్ డస్ట్‌బిన్లు ఉండటంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసన వస్తూ, ఈగలు ముసురుతున్నాయి. స్టోర్ రూమ్ సీలింగ్‌పై దుమ్ము పేరుకుపోగా.. గ్రైండింగ్, కూరగాయలు కట్ చేసే ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండి అపరిశుభ్రంగా మారింది. అంతేకాకుండా, వంటకు ఉపయోగించే కాలీఫ్లవర్‌పై ఫంగస్ పెరిగినట్లు అధికారులు గుర్తించారు. డ్రెయిన్ల వద్ద దుర్వాసన రావడం, ఫ్రిజ్‌లలో నిల్వ చేసిన పిండిపై ఎలాంటి లేబులింగ్ లేకపోవడం గమనించారు. వంటగది, స్టోర్ రూమ్‌లలో ఈగలు, బొద్దింకలు తిరుగుతుండటంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి తోడు మెడికల్ ఫిట్‌నెస్, పెస్ట్ కంట్రోల్, వాటర్ టెస్టింగ్, ప్యాకేజింగ్ మెటీరియల్ టెస్టింగ్‌కు సంబంధించిన ఎలాంటి రికార్డులు రెస్టారెంట్ యాజమాన్యం వద్ద అందుబాటులో లేవు. దీంతో ఫుడ్ లేబులింగ్, హౌస్‌కీపింగ్ వెంటనే మెరుగుపరచాలని ఆదేశిస్తూ అధికారులు నోటీసులు ఇచ్చారు. నల్లగండ్లలోని కోడికూర చిట్టిగారే రెస్టారెంట్‌లోనూ తనిఖీలు కొనసాగాయి. ఇక్కడ నిల్వ ఉంచిన చికెన్, డెజర్ట్స్‌పై ఎలాంటి లేబుల్స్ లేవని అధికారులు గుర్తించారు. ఆ లేబుల్స్ లేని ఆహార పదార్థాలను అక్కడికక్కడే పారవేయించారు. గ్రైండింగ్ ఏరియా సీలింగ్‌పై దుమ్ము పేరుకుపోవడంతో పాటు కిచెన్ సీలింగ్ అంతా పూర్తిగా జిడ్డుగా మారినట్లు కనుగొన్నారు. ఆ జిడ్డును వెంటనే శుభ్రం చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ రెస్టారెంట్‌లోనూ ఉద్యోగుల మెడికల్ ఫిట్‌నెస్, ప్యాకేజింగ్ మెటీరియల్ టెస్టింగ్ రికార్డులు లేకపోవడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు తీవ్రంగా పరిగణించి నోటీసులు జారీ చేశారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం

అమరావతి: ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో 80కి పైగా అజెండా అంశాలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పెట్టుబడుల స్థాపనకు పెద్దపీట వేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న దాదాపు రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన సంబంధించిన నిర్ణయాలకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన, ఏపీ జ్యుడిషియల్ అకాడమీ నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయంతో పనులు చేపట్టడం తదితర నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతిలో ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ, తిరుపతి, కర్నూలు, అన్నవరం ప్రాంతాల్లోనూ పర్యాటక ప్రాజెక్టులకు క్యాబినెట్ అంగీకారం తెలిపింది. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అనంతపురం, కడప జిల్లాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపులు, బయోగ్యాస్ ఎ÷-లాంట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతి ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మొదటి, రెండో దశ కోసం సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లకు సంబంధించి 95 తాత్కాలిక పోస్టుల మంజూరుకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 30 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర కేబినెట్ శుభవార్త చెప్పింది. ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వరంగ సంస్థలు, గురుకుల విద్యాసంస్థలు, సొసైటీ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్ల పెంపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, మెమో-57 ప్రకారం 2004 సంవత్సరానికి ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన సుమారు 11 వేల మంది ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ నుంచి పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపడంతో ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# 'మెట్రో' సమస్య కొలిక్కి!

(మొదటి పేజీ తరువాయి)

స్వాధీన నిబంధనలు, ప్రాజెక్టుకు అవసరమైన మొత్తం నిధుల అంచనా, సరైన రుణదాతలు ఎంపిక వంటి బాధ్యతలను పర్యవేక్షించనుంది. దీంతోపాటు రాబోయే ఫేజ్-2 విస్తరణకు అయ్యే అంచనా వ్యయం ఎంత? అందుకు అనువైన విత్త సహాయక మార్గాలు ఏంటి? అనే కోణంలో కూడా ఈ సంస్థ నివేదికలను సిద్ధం చేయనుంది. భవిష్యత్తులో హైదరాబాద్ మెట్రో విస్తరణ, బదిలీపై తీసుకోబోయే ప్రతి నిర్ణయం ఈ కన్సల్టెంట్ ఇచ్చే తుది నివేదిక ఆధారంగానే ఉండనుంది.

**సంయుక్త బాధ్యతతో..**

మెట్రో ప్రక్రియపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త బాధ్యతను తీసుకుంటున్నాయి. అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు ఇరు ప్రభుత్వాలు ప్రత్యేక సమన్వయకర్తలను రంగంలోకి దించాయి. కేంద్ర ప్రభుత్వం తరపున ఒక ఉన్నతాధికారి, రాష్ట్ర ప్రభుత్వం తరపున పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నోడల్



కోఆర్డినేటర్లుగా వ్యవహరిస్తూ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారు. గత కొంతకాలంగా మెట్రోనిధులు, రుణాల భారం పై కేంద్ర రాష్ట్రాల మధ్య నడుస్తున్న భిన్నాభిప్రాయాలకు ఈ ఉమ్మడి నిర్ణయంతో శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. ఈ విషయంలో తెలంగాణ సమాజం సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని అభినందనలు తెలుపుతోంది. కొద్ది నెలల్లోనే రెండో దశను పట్టాలెక్కించవచ్చని ప్రభుత్వం ఆశతో ఉంది.

## మణికొండలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

గండిపేట(క్రైం మిర్రర్): మణికొండ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆయన ఆశయాలను గుర్తు చేస్తూ నివాళి కార్యక్రమాన్ని చేపట్టారు. భారతీయ సనాతన ధర్మ రక్షణ ధ్యేయంగా భారతీయ జన సంఘ్ స్థాపించిన మార్గదర్శి అఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజలను సంఘటితం సిద్ధాంతంగా పని చేసినటువంటి వ్యక్తి అని గుర్తు చేశారు. ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధానం నహి చలేగా అని నినాదించిన ధైర్యశాలి పటిష్ట జాతీయ నిర్మాణం పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్య చైతన్య శీలి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపాలిటీ బీజేపీ డివిజన్ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలుకూరి బీరప్ప, కోకపెట్ డివిజన్ అధ్యక్షులు మొంద్ర నాగేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు జోన్నాడ సిద్ధప్ప, మాజీ కౌన్సిలర్ వందననాగేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు జోన్నాడ లక్ష్మీ, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సి.హెచ్.ఇందిరా, అధ్యక్షురాలు అనిత, డి.రాజేష్, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బి.శివకుమార్, వైస్ ప్రెసిడెంట్ వెంకటాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ భీమ్‌రెడ్డి, రమేష్, రఘు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# జనసేనలోకి ఆ ముగ్గురు?!

వినిపిస్తోంది. పిఠాపురం నియోజకవర్గంలో మొన్నటి ఎన్నికల్లో పవన్ పై పోటీ చేశారు గీత. ఆ సమయంలో పవన్ కళ్యాణ్ వంగా గీతను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు సోదరితో సమానమని చెప్పారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆమె జనసేనలోకి వస్తే ఆహ్వానిస్తామని చెప్పారు. అప్పట్లోనే ఇది సంచలన అంశంగా మారింది. ప్రజారాజ్యం పార్టీలో వంగా గీతా పని చేశారు. మెగా కుటుంబంతో మంచి సంబంధం ఉంది. గతంలో టిడిపిలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా, రాజ్యసభ సభ్యురాలిగా పనిచేశారు. తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి.. 2014లో పోటీ చేసి ఓడిపోయారు. 2019లో కాకినాడ ఎంపీగా గెలిచారు. 2024 ఎన్నికల్లో పవన్ పై పోటీ చేసి ఓడిపోయారు. ఆమె జనసేనలోకి వస్తే తీసుకునేందుకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. త్వరలో చేరికల కమిటీలో ఒక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

**మేకతోటి సుచరిత..**

మరోవైపు మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత జనసేనలో చేరేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో కూడా ఆమె పేరు ప్రముఖంగా వినిపించింది. ఇప్పుడు కూడా ఆమె పేరు మరోసారి తెరపైకి వచ్చింది. రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇస్తే జనసేనలో చేరేందుకు ఆమె సిద్ధపడుతున్నట్లు సమాచారం. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో 2003లో కాంగ్రెస్ పార్టీలో చేరారు సుచరిత. 2006లో జడ్పీటిసి సభ్యురాలిగా గెలిచిన ఆమె 2009లో ప్రత్తిపాడు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరారు. 2014లో పోటీ చేసి ఓడిపోయారు. 2019లో గెలిచిన సుచరితకు మంత్రివర్గంలో స్థానం ఇచ్చారు జగన్. ఏకంగా హోం శాఖ కేటాయించారు. అయితే మహిళా నేతగా ఎటువంటి వివాదాస్పద ముద్ర లేదు. అందుకే ఆమె వస్తే జనసేనలోకి తీసుకునేందుకు పవన్ డ్రీం సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

**దానేటి వనిత..**

వైసిపి మాజీ మంత్రి దానేటి వనితకు సైతం జనసేన నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం సాగుతోంది. మొన్నటి ఎన్నికల్లో ఆమె గోపాలపురం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2009లో టిడిపి అభ్యర్థిగా గోపాలపురం నుంచి పోటీ చేసి గెలిచారు. వైసిపి ఆవిర్భావంతో ఆ పార్టీ వెంట నడిచారు. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కె.ఎస్ జవహర్ చేతిలో ఓడిపోయారు. 2019లో మాత్రం కొవ్వూరు నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఐదేళ్లపాటు జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో సభ్యురాలిగా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయారు. ఎటువంటి వివాదాస్పద ముద్ర లేకపోవడంతో ఆమె జనసేనలోకి తీసుకునేందుకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ప్రచారం సాగుతోంది. మరి ఇందులో ఎంత నిజం ఉందో తెలియాలి.

## సోమవారం రాత్రి కురిసిన వర్షానికి చెరువుల్లా మారిన రోడ్లను పరిశీలించిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమయమైన రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలను మంగళవారం ఉదయం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి హైడ్రా , జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. శివరాంపల్లి నుంచి అరాంఘర్ వైపు వెళ్లే రహదారిలో దారుల్ ఉలూమ్ వద్ద రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని తొలగించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వరద నీరు నిలిచి ఉండడానికి గల కారణాలు తెలుసుకున్నారు. కాలువల ను విస్తరించి ఇకముందు వర్షపు నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకానున్నట్లు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అర్ధరాత్రి 12న గంటల నుంచి అధికారుల ఫోన్లతో అప్రమత్తమై నీరు రోడ్లపై నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రేటర్ కమిషనర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ రాత్రి రెండు గంటల 15 నిమిషాలకు ఫోన్ చేసి రోడ్లపై నీరు నిలవకుండా చూడాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగిందని జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి





తెలిపారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలుగా గుర్తించిన 11 ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బందులు కనిపించలేదని తెలిపారు. రాందేవ్ బాబా దేవాలయం సమీపంలో మాత్రం నీరు రోడ్డుపై నిలచి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగాయన్నారు . ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించడం జరిగిందని తెలిపారు. నాళాలను విస్తరింపజేసి భవిష్యత్తులో ఎక్కడ వరద నీది నిలవకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. అందులో భాగంగా చెరువు ల వద్ద గల నాళాలను వాటిపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో ఇంజనీరింగ్, హైడ్రా అదికాదులు అప్రమత్తంగా ఉండాలని సమస్యలున్న ప్రాంతంలో వెంటనే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. జోనల్ కమిషనర్ వెంట ఎస్ ఈ నరేందర్ గౌడ్, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సీ హెచ్ రాజు, హైడ్రా అధికారి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యమంటూ పేదల ఇళ్ల కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

పేదల ఇళ్లు లాక్కోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఖమ్మం కలెక్టర్‌తో మాట్లాడి పేదల గూడు లాక్కుంటే ఊరుకోమని చెప్పామని అన్నారు. ఎవరి స్థలాలు అయితే లాక్కున్నారో.. వారికి వెంటనే స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే తానే పోరాడుతానని స్పష్టం చేశారు. తాను దగ్గరుండి ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని భరోసా కల్పించారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని అన్నారు. మరి ఖమ్మం జర్నలిస్టులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. ఖమ్మం జర్నలిస్టులకు ఎందుకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదని నిలదీశారు. ఖమ్మంలో పేదల ఇళ్లు

లాక్కుంటే చూస్తూ ఊరుకోమని.. ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి తనకు హిట్లర్ ఆదర్శమని చెప్పి హైడ్రా పెట్టారని ఎద్దేవా చేశారు. ఆయనకు కళ్లు నెత్తికెక్కాయని.. అహంకారాన్ని ప్రదర్శించే వాళ్లే హిట్లర్‌ని ఆదర్శంగా తీసుకుంటారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి పాలనంత బ్లాక్‌మెయిల్ పాలన అయిపోయిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పాలనలో కనీసం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని దుస్థితి ఉందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా హిందీ వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాలను ప్రస్తావించిన విజయ్ విమర్శకులకు గట్టిగా బదులిచ్చారు. ఈ మేరకు అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందీ భాషనూ వ్యతిరేకించారు. తమిళం, ఇంగ్లీష్‌లతో కూడిన ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉంటామన్నారు. నీట్ వల్ల సామాజిక అసమానతలు పెరుగు తున్నాయని సీఎం విజయ్ చెప్పుకొచ్చారు. విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తున్న ఈ పరీక్షను రద్దుచేసి, ఇంటర్ మార్కుల ఆధారంగా వైద్య సీట్లను కేటాయించాలని తమిళనాడు చాలా కాలంగా కోరుతోందని ఆయన గుర్తుచేశారు. హిందీ భాషపైనా స్పందిస్తూ.. తమిళం రాష్ట్ర భాషగా, ఇంగ్లీష్ అంతర్జాతీయ భాషగా సరిపోతాయని తన వైఖరిని స్పష్టం చేశారు. మూడో భాషను బలవంతంగా రుద్దాల్సిన అవసరంలేదని, రెండు భాషల విధానమే కొనసాగుతుందని తేల్చి చెప్పారు. తమ పార్టీని విమర్శించే వారికి ఈ సందర్భంగా గట్టిగా సమాధాన మిచ్చారు సీఎం విజయ్. ప్రజల మద్దతుతోనే తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. దీని వెనుక ఎన్నో కుట్రలు, సవాళ్లను ఎదుర్కొన్నామన్నారు. 'జనం గుండెల్లో స్థానం సంపాదించడం అంత సులువు కాదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే ఇక్కడకు వచ్చాం. అయినప్పటికీ కొందరు 'నటుడి పార్టీ' అనే విమర్శలు గుప్పిస్తున్నారు. వాటన్నింటినీ మేం పట్టించుకోం. మా రాజకీయాలు పారదర్శకంగా ఉంటాయని విజయ్ చెప్పుకొచ్చారు. అలాగే కుటుంబ రాజకీయాలపై ఆయన మాట్లాడుతూ.. 'మా రాజకీయాలు ఒక్క కుటుంబం కోసమే కాదు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం మాదే. అదే మా పాలన.. అదే మా లక్ష్యం' అని స్పష్టం చేశారు. ఎన్నో సవాళ్లను దాటి తాము అధికారంలోకి వచ్చామని, నటుడి పార్టీ అని తమను ఎంతోమంది ఎగతాళి చేశారని గుర్తుచేసుకున్నారు. మాకు ఈ అధికారం అంత సులువుగా వచ్చింది కాదు. తమిళనాడు ప్రజల హృదయాలను గెలుచుకునేందుకు నేను, నా పార్టీ ఎన్నో కుట్రలు, సవాళ్లను అధిగమించాల్సి వచ్చింది. మాది యాక్టర్ పార్టీ అని, నేను సినిమా షూటింగ్ నుంచి నేరుగా సీఎం కుర్చీలో కూర్చున్నానని చాలా మంది గేలి చేశారు. అలాంటి విమర్శలు నేను పట్టించుకోను. సాధారణంగా చాలా మంది రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్లోకి వెళ్తారు. కానీ, నేను ప్రజల్లోకి వెళ్లిన తర్వాత పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీ చేశా. నాపై నమ్మకం ఉంచి ప్రజలు గెలిపించారని విజయ్ అన్నారు. తమిళనాడులో ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉన్నట్లు సీఎం పునరుద్ఘాటించారు. హిందీ భాషను రుద్దేందుకు కేంద్రం చేస్తోన్న ప్రయత్నాలను తాము ఎప్పటికీ అంగీకరించబోమన్నారు. ప్రసంగంలో భాగంగా ఎన్నికల ప్రచార సమయంలో చోటుచేసుకున్న కరూర్ తొక్కిసలాట ఘటనను విజయ్ ప్రస్తావించారు. 41 మంది ప్రాణాలు కోల్పోయిన ఆ విషాద ఘటన నన్ను ఎంత వేదనకు గురిచేసిందో మాటల్లో చెప్పలేను. ఆ బాధ నన్ను ఎన్నటికీ వదలదు. ఆ ఘటన విషయం లోనూ మాపైనే నిందలేశారు. ఇది అత్యంత దారుణం. రాజకీయాలు ఇంత క్రూరంగా ఉంటాయా అని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాల గురించి స్పందిస్తూ డీఎంకేపై విజయ్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. డీఎంకేను ఉద్దేశిస్తూ కేవలం ఒక కుటుంబానికే ప్రాధాన్యమివ్వడం మా రాజకీయ విధానం కాదు. తమిళనాడులోని ప్రతి కుటుంబానికి మా సేవలందిస్తాం. అదే మా రాజకీయం. అదే మా పాలనా విధానమని విజయ్ పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

గండిపేట(క్రైం మిర్రర్): భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్‌ముదిరాజ్ అధ్యక్షతన డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌ను బుద్వేల్ శ్రీ శివాంజనేయ దేవాలయం వద్ద నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గొప్ప విద్యావేత్త, దేశభక్తుడు, 33 సంవత్సరాల చిన్న వయస్సులో కలకత్తా యూనివర్సిటీకి వైస్ చాన్సలర్ అయ్యారన్నారు. ముఖర్జీ నినాదం ఏక్ దేశ్ మే ధో ప్రధాన్, దో విధాన్, దో నిషాన్ నై చెలేగా అని ఉద్యమించారన్నారు. 1947లో నెహ్రూ క్యాబినేట్ మంత్రివర్గంలో పని చేయడం జరిగడిందన్నారు. కానీ పాకిస్థాన్‌లో హిందువులని బాధపెడుతున్నారని చూడలేక నెహ్రూ, పాక్థిన్ ప్రధానమంత్రి కొన్ని ఒప్పందాలు కుదిరించుకోవడం వల్ల ముఖర్జీ అది నచ్చక తన పదవికి రాజీనామా చేశారన్నారు. ముఖర్జీ 1951లో జంక్షన్ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా ఆందోళనలు చేసి జూలై 11న కశ్మీర్ పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. 1953 జూన్ 23న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జైల్లో అనుమానస్పద స్థితిలో చనిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ ఇన్‌చార్జీ శ్రీధర్, జిల్లా కార్యదర్శి మల్లేష్‌యాదవ్, కోరని సదానంద్, సోల్కర్‌రెడ్డి, పి.వాసు. రాఘవేంద్రచారి, రాజశేఖర్‌రెడ్డి, రజనీకాంత్‌గుప్తా, సురేందర్, సరితరెడ్డి, రాజ్‌కుమార్‌యాదవ్, కవిత, రాకేష్‌గౌడ్, పద్మావతి, రమణ, యాదయ్య, జంగయ్య, ప్రకాష్‌నాయక్, వేణు, నారతంరెడ్డి, పుస్తకాల మురళీ, గోపాల్‌ముదిరాజ్, విజయ్‌యాదవ్, రమకాంత్, సాయి, షేక్ భాషా, సుధాకర్‌రెడ్డి, పెంటయ్య, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్

# ఎడిటోరియల్

4

బుధవారం

24-6-2026

## దేశంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రం!

**దేశంలో రాజకీయాలు అనూహ్య మలుపు తిరుగుతున్నాయి. ప్రధాన పార్టీలన్నీ దంగయిపోతున్నాయి. బెంగాల్ ఫలితాల తరవాత మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆమెను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ మెజార్టీ ఎమ్మెల్యేలు తీర్మానం చేశారు. ఇక మహారాష్ట్రలో బాలథాక్రే స్థాపించిన శివసేన దాదాపు అంతర్థానం అయ్యే దుస్థితిలో ఉంది. యూపిలో అఖిలేశ్ పార్టీలో సైతం ముసలం పుట్టింది. ఇదంతా యాదృచ్ఛికంగా జరుగుతన్నదని భావించడానికి లేదు.**


మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు వీగిపోయిన తరవాత అధికార బిజెపి వేస్తున్న ఎత్తులకు ప్రాంతీయ పార్టీలు చిత్తవుతున్నాయి. ఇదే ఆయా పార్టీల పునాదులను పెకిలిస్తోందని భావించాలి. ఇదంతా కూడా మళ్లీ డీ లిమిటేషన్, మహిళా బిల్లును గట్టెక్కించే పనిలో అధికార పార్టీ చేస్తున్న కసరత్తుగానే గుర్తించాలి. ఈసారి ఈ రెండు బిల్లును ఎలాగైనా గట్టెక్కించే పనిలో మోడీ ద్వయంయ ఉన్నట్లుగా అర్థం అవుతోంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ముసాయిదాను సిద్ధం చేసినా పార్లమెంట్‌లో తగిన మద్దతు దక్కుతుందన్న నమ్మకం కలిగితేనే ఈ బిల్లును సభ ముందుకు తీసుకురావాలని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ చట్టం ఆమోదం పొందాలంటే లోక్‌సభ.. రాజ్యసభల్లో మూడింట రెండు వంతుల ప్రత్యేక మెజారిటీ సాధించాలి. అంతటితో ఈ పక్రియ పూర్తి కాదు. దేశంలోని కనీసం సగంరాష్ట్రాల శాసనసభలు ఈ బిల్లును ఆమోదించి తీరాల్సి ఉంటుంది. సంఖ్యాబలంపై పూర్తి ధీమా వచ్చాకే ఎన్డీయే సర్కార్ ఈ మహిళా బిల్లును అధికారికంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. గతంలో జరిగిన అవమానానికి బద్లా తీసుకునే పనిగా కూడా భావిస్తున్నారు. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ల అమలుపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఈ బిల్లును అమలులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తెరవెనుక పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తోందనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. డీలిమిటేషన్.. సీట్ల పెంపు లాంటి కీలక అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ ఓ సరికొత్త ముసాయిదాను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ వర్షాకాల సమావేశాల్లోనే దీనిని గట్టెక్కించే పనిలో భాగగంఆ బలాన్ని పెంచుకునే ఎత్తులో బిజెపి ఉన్ట్లు స్పష్టం అవుతోంది. గతంలో ప్రతగిపాదించినట్లుగానే లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను ఏకంగా 50 శాతం పెంచే ఆలోచనలో మోడీ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలన్న డిమాండ్ దశాబ్దాలుగా ఉంది. ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు వ్యతిరేకించడంతో అది వీగిపోయింది. బెంగాల్, తమిళనాడు ఎన్నికల తర్వాత విపక్షాల బలం తగ్గడంతో మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్ర ప్రభుత్వం వేగంగా పావులు కదుపుతోంది. మరింత పకడ్బందీగా 133వ రాజ్యాంగ సవరణను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. ముఖ్యంగా సీట్ల పునర్విభజన సమయంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి వస్తున్న అభ్యంతరాలకు చెక్ పెట్టేలా ఈ కొత్త ముసాయిదాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ స్థానాల పెంపు వల్ల జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే.. రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తిని 1971 జనాభా లెక్కల ఆధారంగానే కొనసాగించాలని కేంద్రం గట్టిగా భావిస్తోంది. అదే సమయంలో ఒక రాష్ట్రం పరిధిలో నియోజకవర్గాల సరిహద్దుల మార్పునకు మాత్రం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు ప్రచారం సాగుతోంది.ప్రభుత్వం సిద్ధం చేసిన ఈ కొత్త ముసాయిదా లో అత్యంత కీలకమైన అంశం చట్టసభల స్థానాల పెంపు. లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను భారీగా పెంచబోతున్నారు. వీలైనంత వరకు అన్ని చోట్లా ఏకంగా 50 శాతం మేర సీట్లను పెంచాలని కేంద్రం భావిస్తోంది.. సాధ్యమైనంత వరకు 50 శాతం పెంపు విధానాన్ని అమలు చేసి.. మహిళలకు తగినన్ని సీట్లు కేటాయించాలని చూస్తున్నారు. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 55, 81, 82తో పాటు 170, 330లకు మార్పులు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న డీలిమిటేషన్ బిల్లులో కూడా తగిన సవరణలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో ఏర్పాటు చేయబోయే నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ ఈ కొత్త సూత్రాల ఆధారంగానే తన పనిని కొనసాగించాల్సి ఉంటుంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే ముందుగా సభలో మొత్తం సభ్యుల సంఖ్య పెరగాలి. అప్పుడే సిట్టింగ్ ఎంపీలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఈ సీట్ల పెంపు పక్రియతో కేవలం మహిళలకే కాకుండా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కూడా భారీగా రాజకీయ లబ్ది చేకూరనుంది. తాజా ప్రతిపాదనల ప్రకారం చూస్తే.. లోక్‌సభలో ఎస్సీ స్థానాలు ప్రస్తుతమున్న 84 నుంచి ఒకేసారి 136కు పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అలాగే ఎస్టీల స్థానాలు కూడా 47 నుంచి 70కి పెరగనున్నాయి. ఈ మార్పు చేయడం ద్వారా లోక్‌సభలో షెడ్యూల్డ్ కులాలకు దక్కాల్సిన పూర్తి 16 శాతం కోటా వారికి అందుతుంది. పెరిగిన ఈ కొత్త స్థానాల్లో మహిళా రిజర్వేషన్లను వర్టికల్ విధానంలో పక్కాగా అమలు చేస్తారని ప్రచారం. అంటే పెరిగిన ఎస్సీ.. ఎస్టీ స్థానాల్లో కూడా మూడో వంతు సీట్లను ఆయా వర్గాలకు చెందిన మహిళలకే కేటాయిస్తారు. ఈ మొత్తం రాజకీయ పక్రియను 2029 సాధారణ ఎన్నికల నాటికి పూర్తి చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. డీలిమిటేషన్ విషయంలో పలు రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని.. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపేలా ప్రధానమంత్రి కార్యాలయం ఇప్పటికే ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే ఈ భారీ నిర్ణయం అమలు చేయడం ప్రభుత్వానికి అంత సులభం కాదు. దీనికోసం చట్టసభల్లో స్పష్టమైన సంఖ్యాబలం అత్యవసరం. అందుకే ఇప్పుడు ఆయా పార్టీల్లో పగుళ్లు పడుతు న్నాయి. బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో దాదాపు ఆయా ప ఆర్టీలకు వణుకు పుట్టించేలా చీలికలు మొదలయ్యాయి. దీంతో లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజార్టీ కోసం యత్నాలు మొదలయ్యాయని భావించాలి. తమిళనాడులో కూడా డిఎంకె పరోక్షంగా మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు. కాంగ్రెస్‌పై గుర్రుగా ఉన్న ఆ పార్టీ,ఇండి కూటమితో కలసి వెళ్లకపోవచ్చు. మొత్తంగా రానున్న రోజుల్లో ఈ ముఖచిత్రం మరింత స్పష్టంగా ఆవిష్కృతం కానుంది.

# మనిషి సృష్టించిన సామ్రాజ్యం.. మనిషినే మింగుతున్నదా?

మానవుడు ఈ అనంత విశ్వంలో, ఈ నీలి రంగు భూమిపై అడుగుపెట్టిన ఆ తొలి క్షణం నుండి నేటి వరకు నిరంతరం ఏదో ఒకటి సృష్టిస్తూనే ఉన్నాడు. నాడు అడవుల్లో తిరుగుతూ, రాతిని రాతితో ఢీకొట్టి నిప్పును కనుగొన్న ఆదిమ కాలపు రాతి పరికరాల నుండి మొదలుపెట్టి నేడు ప్రపంచాన్నే శాసిస్తున్న, ఆలోచించగల కృత్రిమ మేధస్సు వరకూ ప్రతి అద్భుత ఆవిష్కరణ వెనుక ఒకే ఒక్క మహోన్నత లక్ష్యం దాగుంది. అది. తన జీవితాన్ని మరింత సులభంగా, సుఖంగా, అత్యంత సార్థకంగా మార్చుకోవడం. కానీ, కాలచక్రం తిరిగిన కొద్దీ, ఇరవై ఒకటో శతాబ్దపు ఈ ఆధునిక సంధియుగంలో మనం ఒక విచిత్రమైన, అత్యంత కలవరపరిచే తాత్విక ప్రశ్నను బలంగా ఎదుర్కొంటున్నాం. మనిషి తన సొంత సౌకర్యం కోసం, రక్షణ కోసం అహోరాత్రులు శ్రమించి నిర్మించుకున్న సామాజిక, సాంకేతిక వ్యవస్థలే ఇప్పుడు తిరిగి ఆ మనిషిని నియంత్రిస్తున్నాయా? అసలు అతను ఈ భూమిపై స్వేచ్ఛగా జీవిస్తున్నాడా, లేక తనే స్వయంగా కన్న బిడ్డల లాంటి తన సొంత సృష్టికే బానిసగా మారిపోయాడా? ఈ ప్రశ్న కేవలం కాఫీ టేబుల్స్ దగ్గరో, లేక మేధావుల గోష్ఠుల్లోనో జరిగే ఒక తాత్విక చర్చకు మాత్రమే పరిమితమైనది కాదు. ఇది ప్రతి పల్లెలో, ప్రతి పట్నంలో, ప్రతి ఇంట్లో, చివరకు ప్రతి ఒక్క వ్యక్తి అంతరంగంలోనూ నిత్యం ప్రతిఫలిస్తున్న నిష్ఠుర వాస్తవం. ఒకసారి మన చుట్టూ ఉన్న లోకాన్ని లోతుగా గమనిస్తే, మనం కట్టుకున్న కోటలే మనకు జైలు గోడలుగా మారిన వైనం స్పష్టంగా కనిపిస్తుంది. స్మార్ట్‌ఫోన్ ఆధునిక మానవ మేధస్సుకు ఒక అద్భుతమైన మచ్చుతునక. సమస్త సమాచారాన్ని, ప్రపంచాన్ని తీసుకొచ్చి మన అరచేతిలో పెట్టింది. కానీ, నేడు లోకాన్ని ఒక్కసారి పరికిస్తే ఎందరు మంది ఉదయం కళ్లు తెరవగానే సూర్య నమస్కారం ముక్కైనా చేయకుండా, పక్కనే ఉన్న ఫోన్ స్క్రీన్‌ను అన్‌లాక్ చేస్తున్నారో అలాగే రాత్రి నిద్రపోయే ముందు కళ్లు కాయలు కాచేలా చివరగా ఫోన్ చూసి, ఆ వెలుతురులోనే అలసిపోయి నిద్రపోతున్నారో లెక్క ఉందా? సోషల్ మీడియాలో ఒక్క చిన్న నోటిఫికేషన్ టోన్ వినబడితే చాలు, గుండె గుభేల్లుమంటుంది. అది మన అస్తిత్వాన్ని ఎవరో గుర్తించారనే ఒక చిన్న లైక్ కోసమైనా కావచ్చు, లేదా కామెంట్ కోసమైనా కావచ్చు. ముఖ్యంగా నేటి నవతరం యువత విషయంలో అయితే ఈ డిజిటల్ వ్యసనం మరింత తీవ్రంగా, ఆందోళనకరంగా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో నా సరికొత్త పోస్ట్‌కి ఎన్ని లైక్‌లు వచ్చాయి? ఎంతమంది వ్యూస్ ఇచ్చారు? అనే అల్పమైన ప్రశ్నలే వారి రోజువారీ మానసిక ఆరోగ్యాన్ని, ఆనందాన్ని నిర్ణయిస్తున్నాయి. ఒక లైక్ ఎక్కువ వస్తే గాల్లో తేలిపోవడం, రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్ళిపోవడం చూస్తున్నాం. ఇది ఎంతమాత్రం స్వేచ్ఛ కాదు. ఇది సాంకేతికతపై మనిషి పెంచుకున్న తీవ్రమైన ఆధారపడడం. ఒక రకమైన అదృశ్య, నిశ్శబ్ద డిజిటల్ బంధనం. మనల్ని మనం కోల్పోతూ, ఒక కృత్రిమ ప్రపంచంలో బందీలమవుతున్నాం. మానవ సమాజం సజావుగా సాగడానికి, వస్తు మార్పిడికి అనువుగా మనిషి తన జీవితానికి ఒక నమ్మకమైన సేవకుడిగా ఆర్థిక వ్యవస్థను నిర్మించుకున్నాడు. కానీ, నేటి గ్లోబల్ మార్కెట్ పరిస్థితి ఏమిటి? ఆర్థిక వ్యవస్థ యొక్క కఠినమైన నియమాలు, బ్యాంకుల వడ్డీ రేట్లు, స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులు ఇవన్నీ కలిసి ఈ భూమ్మీద ఉన్న కోట్లాది మంది సామాన్య మనుషుల దైనందిన జీవితాలను, వారి ఆకలిని శాసిస్తున్నాయి. రేయింబవళ్లు కష్టపడి దేశానికి అన్నం పెట్టే రైతు పంట పండిస్తాడు, కానీ ఆ పంటకు కనీస ధర నిర్ణయించే హక్కు ఆ సృష్టికర్తకు లేదు. ఫ్యాక్టరీలలో రక్తాన్ని చెమటగా మార్చే కార్మికుడు శ్రమిస్తాడు, కానీ అతని కనీస వేతనం పొందే హక్కు ఎన్నిసార్లు కార్పొరేట్ శక్తుల చేతిలో హరించుకుపోతుందో మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. నేటి మధ్యతరగతి జీవిని అడగండి. నువ్వు ఇఎంఐ లు కట్టడం కోసం ఉద్యోగం చేస్తున్నావా, లేక ఉద్యోగం చేయడం కోసం బతుకుతున్నావా? అని ప్రశ్నిస్తే చాలా మంది పెదవులపై చేదు నిశ్శబ్దమే జవాబుగా మిగులుతుంది. మనిషి కేవలం పని చేయడం కోసమే జీవించడం మొదలుపెట్టాడు కానీ, ప్రశాంతంగా జీవించడం కోసం పని చేయడం ఎప్పుడో మానేశాడు. ఉరుకుల పరుగుల ఈ యాంత్రిక జీవన విధానం వ్యవస్థ సాధించిన విజయమా లేక ఒక స్వతంత్ర వ్యక్తిగా మనిషి చవిచూసిన ఘోర వైఫల్యమా? ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. మానవుడు ఒంటరిగా జీవించలేడు. అందుకే ఒక క్రమబద్ధమైన సమాజంగా నిలబడటానికి అనేక వ్యవస్థలను, నమ్మకాలను నిర్మించుకున్నాడు. కుటుంబం, కులం, మతం, సాంప్రదాయం, వివాహం ఇవన్నీ ఒకప్పుడు ఒకానొక సముదాయంగా మనుషులందరికీ కొండంత బలాన్ని, భద్రతను ఇచ్చాయి. కానీ, కాలక్రమేణా ఈ వ్యవస్థలు కుంచించుకుపోయి, నేడు ఎందరి పచ్చని జీవితాలను, ఆశలను సజీవంగా దహనం చేస్తున్నాయో కూడా మనం చూస్తూనే ఉన్నాం. ఒక స్వచ్ఛమైన మనసున్న యువతీ యువకులు తాము ప్రేమించిన వ్యక్తితో జీవితాన్ని పంచుకోవాలని అనుకుంటే, అక్కడ ప్రేమ కంటే ముందు కులం, మతం అనే గోడలు అడ్డుపడుతున్నాయి. ఒక అపారమైన ప్రతిభావంతుడు తన అర్హతతో అగ్రశ్రేణి వృత్తిలో ఎదగాలని చూస్తే, అలిఖిత సామాజిక



నిర్మాణాలు, పక్షపాతాలు అతని కాళ్లకు బంధాలు వేస్తున్నాయి. సమాజంలో నాలుగుగురు ఏమనుకుంటారు? మనవాళ్లు ఏమంటారు? అనే ఒక తెలియని నిరంతర భయం ఇది సమాజం మన చుట్టూ నిర్మించిన ఒక అదృశ్యమైన, బలమైన కోట గోడ. ఈ గోడను ఒకప్పుడు మనిషే తన రక్షణ కోసం కట్టాడు, కానీ కాలక్రమేణా అదే గోడకు తానే ఖైదీగా మారి, ఊపిరి ఆడక కొట్టుమిట్టాడుతున్నాడు. నిజమైన విద్య అనేది మనిషిని అజ్ఞానపు చీకట్ల నుండి ముక్తికి, ప్రకాశానికి తీసుకెళ్లాలి. స్వేచ్ఛగా ఆలోచించడానికి, సమాజాన్ని ప్రశ్నించడానికి, కొత్త విషయాలను సృష్టించడానికి తోడ్పడాలి. కానీ, నేటి కార్పొరేట్ విద్యా వ్యవస్థ విద్యార్థులను ఏం తయారు చేస్తోంది? కేవలం మార్కులు తెచ్చుకో, ర్యాంకులు సాధించు, లక్షల జీతం వచ్చే ఒక పొందికైన ఉద్యోగంలో చేరు, ఆపై జీవితాంతం ఇఎంఐలు కట్టుకుంటూ బతుకు ఇదే పరమార్థం అన్నట్లుగా చిన్నప్పటి నుండే నూరిపోస్తోంది. విద్యార్థులు పుస్తకాలు తెరిచి ఈ సృజనాత్మక అంశంలో నేను ఏమి నేర్చుకోవాలి? అని ఆలోచించే బదులు పరీక్షల్లో ఏ ప్రశ్న ఎక్కువ మార్కులు తెచ్చిపెడుతుంది? అని మాత్రమే ఆలోచిస్తున్నారు. పాఠశాల గంట కొట్టగానే నవ్వుతూ మైదానంలోకి పరుగెత్తి, స్వేచ్ఛగా ఆడుకునే బాల్యాన్ని నేటి పిల్లలు పూర్తిగా మర్చిపోయారు. తెల్లవారుజాము నుండి రాత్రి దాకా ట్యూషన్‌లు, రౌండ్ ది క్లాక్ మాక్ టెస్ట్‌లు, ర్యాంకింగ్‌ల ఒత్తిడి... ఒక పసివాడి చిన్ని మనసు ఈ మోయలేని భారాన్ని మోయడానికి ఎంతమాత్రం సృష్టించబడలేదు. నేటి విద్యా వ్యవస్థ జ్ఞానాన్ని, విలువలను బోధించే బదులు కేవలం ర్యాంకుల రేసును, మానసిక ఒత్తిడిని మాత్రమే పెంచుతోంది. ఇది విద్యా వ్యవస్థ యొక్క దారుణమైన వైఫల్యం కాదా? మనం గర్వంగా చెప్పుకునే ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క పాలన అబ్రహం లింకన్ చెప్పిన ఈ సూత్రం వినడానికి ఎంతో బాగుంటుంది. కానీ, వాస్తవ రాజకీయంలో కేవలం ఐదేళ్లకొకసారి వచ్చే ఎన్నికల సీజన్‌లో మాత్రమే ఈ సార్వభౌములైన ప్రజలు పాలకులకు గుర్తుకొస్తారు. మిగతా ఐదేళ్లూ ఆ రాజకీయ వ్యవస్థ సామాన్యుడితో సంబంధం లేకుండా తనకు తానుగా, తన స్వార్థ ప్రయోజనాల కోసం నడుచుకుంటుంది. తెరవెనుక లాబీయింగ్, అధికార దాహం, కుర్చీలాటలు, ప్రజా నిధుల దుర్వినియోగం ఇవన్నీ ఒక సాధారణ పౌరుడి రోజువారీ జీవితాన్ని, రోడ్లను, ధరలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. కానీ, ఆ వ్యవస్థను ప్రశ్నించే లేదా నియంత్రించే కనీస అధికారం ఆ పౌరుడికి ఉండటం లేదు. ఐదేళ్లకొకసారి ఓటు వేసే హక్కు అయితే ఉంది, కానీ దేశ భవిష్యత్తును మార్చే నిజమైన నిర్ణయాధికారం సామాన్యుడికి ఉందా? ఇది కూడా ఒక వ్యవస్థ సృష్టించిన రంగుల భ్రమ కాదా? అయితే, ఈ విశ్లేషణ అంతా కేవలం నిరాశావాదానికి ప్రతీక కాదు. సమాజంలో ఉన్న వ్యవస్థలన్నీ చెడ్డవి అని కొట్టిపారేయడం కూడా దీని ఉద్దేశం కాదు. మానవ మనుగడకు వ్యవస్థలు కచ్చితంగా అవసరమే. కానీ, ఆ వ్యవస్థలు మనిషిని పాలించే యజమానులుగా మారకూడదు; మనిషే వాటిని శాసించే అధిపతిగా ఉండాలి. ఈనాడు అసలు సమస్య ఎక్కడ వస్తోందంటే మనం వ్యవస్థలను, వాటి లోపాలను ప్రశ్నించడం పూర్తిగా మానేశాం. యుగయుగాలుగా ఇది ఇంతే.. ఇది ఇలాగే ఉంటుంది అనే అలసత్వపు మాట వినగానే సామాన్యుడు తలదించుకుంటున్నాడు. ఇక్కడే మనకు చేతన అవసరం. చేతన అంటే మన చుట్టూ ఉన్న వ్యవస్థల స్వరూపాన్ని, వాటి దోపిడీని సరిగ్గా గుర్తించే చైతన్యం. ఈ సామాజిక నిర్మాణం నా వ్యక్తిగత స్వేచ్ఛను నిర్బంధిస్తోందా? అని నిలదీసే ధైర్యం. ఆ చేతనే మనిషిని అన్ని రకాల ఆధునిక బానిసత్వాల నుండి విముక్తి చేయగలదు. నాడు మహాత్మా గాంధీజీ విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వహస్తాలతో రాట్నంపై నేసిన ఖాదీ వస్త్రాన్ని ధరించినప్పుడు అది కేవలం ఒక బట్ట కాదు అది బ్రిటీష్ వారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఎదిరించిన ఒక సత్యాగ్రహం. అలాగే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి ఒక అద్భుతమైన రాజ్యాంగాన్ని రచించినప్పుడు, అది కేవలం కొన్ని చట్టాల పుస్తకం కాదు శతాబ్దాలుగా ఉన్న కుల, సాంఘిక అసమానతల వ్యవస్థలను కూకటివేళ్లతో సవాలు చేసిన ఒక విప్లవాత్మక ఆయుధం. చరిత్రలో నిలిచిన మహానుభావులు, సంస్కర్తలు అందరూ సరిగ్గా ఇదే చేశారు. వారు వ్యవస్థలకు లొంగిపోయే దాసులుగా కాకుండా, ఆ వ్యవస్థల లోపాలను ఎండగట్టి, వాటిని ప్రజానుకూలంగా మార్చే ధీరులుగా నిలిచారు. ప్రస్తుత ఆధునిక కాలంలో మనిషి తెలియకుండానే ఒకేసారి అనేక వ్యవస్థలకు బానిసగా మారిపోయాడు. అటు సాంకేతికతకు, ఇటు ఆర్థిక లావాదేవీలకు, మరోవైపు సమాజపు అంచనాలకు, ఇంకోవైపు రాజకీయ నిర్మాణాలకు ఇలా అన్ని వైపులా బంధింపబడ్డాడు. విచిత్రం ఏమిటంటే, ఈ వ్యవస్థలన్నీ ఒకప్పుడు అతను తన చేతులతో సృష్టించినవే, కానీ నేడు అవే క్రూరమైన అక్టోపస్ లాగా అతన్నే చుట్టుముట్టాయి. గుర్తుంచుకోండి బానిసత్వం అనేది ఎప్పుడూ కేవలం చేతులకు, కాళ్లకు వేసే ఇనుప గొలుసులతో మాత్రమే ఉండదు. అది మన దైనందిన అలవాట్లలో ఉంటుంది, అంతరంగంలో దాగున్న భయాలలో ఉంటుంది, ఈ లోకం ఇంతే ఇది ఎప్పటికీ మారదు అనే బద్ధకపు నమ్మకంలో దాగి ఉంటుంది. కానీ, మానవ పరిణామ క్రమ చరిత్ర ఒక అద్భుతమైన విషయాన్ని మళ్లీ మళ్లీ నిరూపించింది. మనిషి అనుకుంటే ఎంతటి సామ్రాజ్యాన్నైనా కూల్చగలడు, మళ్లీ లేవగలడు, నిలదీయగలడు, వ్యవస్థలను మార్చగలడు. ఇకనైనా మనకు చుట్టూ ఉన్న యాంత్రిక వ్యవస్థలకు మూగ బానిసలుగా కాకుండా, ఆ వ్యవస్థలకు అధిపతిగా, స్వేచ్ఛా జీవిగా తలెత్తుకుని జీవించే సాహసం కావాలి. మన ఆలోచనలకు, ఆశయాలకు పదును పెట్టాలి. ఎందుకంటే, వ్యవస్థల కంటే మనిషే గొప్పవాడు. అదే నిజమైన మానవత్వం అదే మనకు కావలసిన అసలైన, సంపూర్ణమైన స్వేచ్ఛ!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

## 60 ఏళ్ల ప్రయాణంలో శివసేన అంతర్థాన దశ

**ఉద్ధవ్ స్వయంకృతంతో పార్టీకి ముప్పు...తండ్రి ఆశయాలు కాపాడడంలో పూర్తిగా విఫలం**

ముంబై: మహారాష్ట్రలో బలంగా నిలిచిన శివసేన కథ ఇంక కంచికేనా అన్న చర్చ సాగుతోంది. బాణంలా దూసుకుని వచ్చిన బాల్ థాక్రే స్థాపించిన 'శివసేన' సరిగ్గా 60 వసంతాలు పూర్తి చేసుకుని వజ్రోత్సవ వేడుకలకు సిద్ధం అవుతున్న వేళ..అంతర్థానానికి దగ్గరవుతోంది. యాదృచ్ఛికమే అయినా 60 వసంతాల పార్టీ ఇలా కావడం స్వయంకృతమే. 1966 జూన్ 19న ముంబైలోని చారిత్రాత్మక శివాజీ పార్క్‌లో బాల్ థాక్రే కొబ్బరికాయ కొట్టి ఈ పార్టీని ప్రారంభించారు. నాడు కొద్దిమంది మద్దతుదారులు, వేలాది మంది 'మరాఠీ మానుస్' సాక్షిగా పురుడుపోసుకున్న ఈ ప్రాంతీయ మహావృక్షం.. రెక్కలు విరిగాయి. నేలకొరగడానికి సిద్ధంగా ఉంది. విచిత్రమేమిటంటే.. బాల్ థాక్రే స్థాపించిన అసలైన 'శివసేన' పేరు, దాని సాంప్రదాయక 'విల్లు-బాణం' గుర్తు ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే వశమయ్యాయి. మరోవైపు ఉద్ధవ్ థాక్రే వద్ద తండ్రి పెట్టిన పార్టీ పేరు కానీ, గుర్తు కానీ మిగల్లేదు. వారి పార్టీ ఇప్పుడు 'శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాక్రే)'గా రూపాంతరం చెంది, 'మశాల్' (దివిటీ) గుర్తుతో మనుగడ సాగిస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ దివిటీ సైతం దాదాపు ఆరిపోయే స్థితికి చేరుకుంది. శివసేనను స్థాపించినప్పుడు బాల్ థాక్రే రెండు ప్రధాన ఆశయాలను నిర్దేశించుకున్నారు. ఒకటి 'మరాఠీ అస్తిత్వం', రెండోది 'హిందుత్వ సిద్ధాంతం'. కానీ నేడు ఉద్ధవ్ థాక్రే తన తండ్రి నుంచి వచ్చిన ఈ రెండు రాజకీయ వారసత్వాలను కాపాడుకోవడానికి తీవ్రంగా పోరాడాల్సి వస్తోంది. బాల్ థాక్రే హయాంలో శివసేన సాధించిన శిఖరాగ్రాల నుంచి ఉద్ధవ్ హయాంలో ఎదుర్కొంటున్న జీవన్మరణ పరిస్థితి వరకు అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. 1992 జూలై 18న శివసేనలో జరిగిన ఘటన సంచనలంగా మారింది. బాల్ థాక్రే పార్టీని ఒక సొంత ఆస్తిలా చూస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో కలత చెందిన బాల్ థాక్రే, పార్టీ ముఖపత్రం 'సామ్నా'లో ఒక వ్యాసం రాస్తూ.. తాను శివసేన నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఈ వార్తతో మహారాష్ట్రవ్యాప్తంగా ఉన్న శివసైనికుల్లో తీవ్ర కలకలం రేగింది. ముంబైలోని శివసేన ప్రధాన కార్యాలయం వెలుపల లక్షలాది మంది సైనికులు తరలివచ్చి.. 'బాలాసాహెబ్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి' అని కన్నీటితో వేడుకున్నారు. శివసైనికులకు తనపై ఉన్న ఆ అచంచలమైన ప్రేమాభిమానాలను చూసి బాల్ థాక్రే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోక తప్పలేదు. బాల్ థాక్రే బతికున్నంత కాలం మహారాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువు వారి నివాసమైన 'మాతోశ్రీ' మాత్రమే. శివసేన అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. ముంబై నగర రిమోట్ కంట్రోల్ బాలాసాహెబ్ చేతుల్లోనే ఉండేది. 'మాతోశ్రీ' నుంచి చిన్న సంకేతం వస్తే చాలు.. ముంబై స్థంభించిపోయేది.

# అంతర్రాష్ట్ర కార్ల దొంగను పట్టుకున్న వనస్థలిపురం పోలీసులు

## మూడు కార్లు, ఒక బైక్ స్వాధినం, నిందితుడిని రిమాండ్ కు తరలింపు





**ఎల్బీనగర్ జూన్ 23 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** అంతర్రాష్ట్ర వాహనాలు దొంగతనం చేసే ఒక ఘరానా నిందితుడిని వనస్థలిపురం పోలీసులు మరియు ఎల్బీనగర్ సిసిఎస్ పోలీసులు ఇల్లా వెంకటరమణ(37) అనే నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నారు.

**ఎల్బీనగర్ డిసిపి అనురాధ ఐపీఎస్ తెలిపిన వివరాల ప్రకారం**

మల్కాజ్గిరి కమిషనరేట్, వనస్థలిపురంలోని సుష్మా థియేటర్ క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి నెంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిల్ పై వెళ్తుండగా పోలీసులు అతనిని అడ్డుకున్నారు ఆ వాహనదారుడు భయాందోళనకు గురై పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు అతన్ని చాకచక్యంగా చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారూ, అతని వద్ద ఉన్న ఒక బ్యాగ్ ని తనిఖీ చేయగా అందులో వాహనాల గ్లాసులను పగలగొట్టే పరికరాలు లభ్యమయ్యాయి అని, అతనిని వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా తను గతంలో చేసిన దొంగతనాలను ఒప్పుకున్నాడు అని, కేసు నమోదు చేసుకుని రిమాండ్ కు తరలించాము అని డిసిపి అనురాధ తెలిపారు.

**నేరస్తుడి వివరాలలోకి వెళితే**

ఇల్లా వెంకటరమణ, రాజమహేంద్రవరం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, రాజానగరం మండలం నరేంద్రపురం గ్రామానికి చెందిన వ్యక్తి. ఇతను గతంలో కువైట్ లో కార్ మెకానిక్ గా 8 ఏళ్ల పాటు పనిచేసిన కాలంలో వాహనాల సెక్యూరిటీ మోడ్యూల్స్ ను ఎలా ట్యాంపర్ చేయాలో సాంకేతిక నైపుణ్యాన్ని నేర్చుకున్నాడు. దొంగతనాలు చేయడానికి అతను గ్లాస్ బ్రేకింగ్ రాడుతో టార్గెట్ చేసిన కారు కిటికీని పగలగొట్టి, స్టీరింగ్ లాక్ ని తొలగించి వాహనం యొక్క అసలు ఇంజన్ కంట్రోల్ మోడ్యూల్స్ మరియు బాడీ కంట్రోల్ మోడ్యూల్స్ స్థానంలో తాను స్వయంగా మార్పులు చేసిన కిట్లను అమర్చేవాడు. ఆ తర్వాత డూప్లికేట్ కీలను ఉపయోగించి వాహనాన్ని స్టార్ట్ చేసేవాడు, దొంగిలించిన కారులను విక్రయించడానికి ముందు పాత లేదా ప్రమాదానికి గురైన వాహనాలను కొనుగోలు చేసి, వాటి ఇంజన్ మరియు చేయిస్ నెంబర్లను ఈ దొంగలించిన కార్లకి మార్చడం అతని నైపుణ్యం. నిందితుడిపై గతంలో మహబూబ్నగర్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, ఆంధ్రప్రదేశ్ ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో ఒక కేసు, వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో మూడు కేసులు నమోదు చేసి ఉన్నట్లు డీసీపీ తెలిపారు. ఈ కేసు మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతి ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎల్బీనగర్ డిసిపి అనురాధ ఐపీఎస్ పర్యవేక్షణలో అడిషనల్ డీసీపీ ఎల్బీనగర్ జోన్ కోటేశ్వరరావు, వనస్థలిపురం డివిజన్ ఏసిపి కాశిరెడ్డి, సిసిఎస్ అడిషనల్ డిసిపి సిహెచ్ రామేశ్వర్ ల ఆధ్వర్యంలో వనస్థలిపురం ఇన్స్పెక్టర్ ఎస్ రవిబాబు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బి.రాజేష్, డిటెక్టివ్ ఎస్సై ఎస్.కే యూసుఫ్ జానీ, ఉపేందర్, ఎస్సై సిసిఎస్ ఎల్బీనగర్ అండ్ వనస్థలిపురం క్రైమ్ మరియు సిసిఎస్ లు ఈ కేసును చేదించి మూడు కార్లు ఒక బైకు స్వాధీన పరచుకున్నారు.

# ఘనంగా డా శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

### నివాళులర్పించిన బీజేపీ మండల శాఖ



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 23(క్రైమ్ మిర్రర్) :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది నాయకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహీ చలేగా" అనే నినాదంతో జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని చాటిచెప్పి, ప్రత్యేక ప్రతిపత్తికి వ్యతిరేకంగా చివరి వరకు పోరాడిన మహోన్నత నాయకుడు అని కొనియాడారు. ఆయన ఆశయాల స్ఫూర్తితోనే జమ్మూ కాశ్మీర్కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 రద్దు సాధ్యమైందని అన్నారు.అనంతరం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శీను,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కుల రాజు యాదవ్, బీజేపీ జిల్లా నాయకులు వంగరి రఘు, మండల నాయకులు కోడూరు బీరప్ప,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,అంతటి సురేష్ గౌడ్, గుండు జంగయ్య గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, గుండు శివరామరాజు గౌడ్, అంతటి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎంపీడీవో పి సునీత తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని మురుగు కాలువల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లో వేయాలని సూచించారు.పరిశుభ్రమైన వాతావరణం వల్ల వ్యాధులు దూరమై, ప్రజలు ఆరోగ్యంగా జీవించగలరని పేర్కొన్నారు. గ్రామాల్లో డ్రైనేజీలు ఏర్పాటు చేసి పరిశుభ్రతను కాపాడుతామని తెలిపారు. గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛతను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని, పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. "మన పరిసరాలు -- మన బాధ్యత" అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు.


## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

### సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595


# నాణ్యమైన విత్తనమే అధిక దిగుబడికి తొలి అడుగు..

- రైతులకు నాణ్యమైనవిత్తనా లపై అవగాహన ఎంతో అవసరం..!
- కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె. పురుషోత్తం రెడ్డి..



**క్రైమ్ మిర్రర్ :కొందుర్గు :-** ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కొందుర్గు రైతు వేదికలో విత్తన మేళా విజయవంతంగా నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొందుర్గు రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా (సీడ్ మేళా) ప్రచార కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలు అందించడంతో పాటు ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విత్తన మేళాలో నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగం, అధిక దిగుబడులు ఇచ్చే వంగడాల పద్ధతులపై రై మినుములు, శనగలు, ఇతర పప్పు దినుసులు కూరగాయల విత్తనాలా పై అవగాహనా ఎంతో అవసరం అన్నారు..ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు లక్ష్మీకాంత్, రమణ, వాసవి, వెంకటేష్, ఎరువుల దుకాణాల యజమానులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బందు విజయవంతం




**చౌటుప్పల్,జూన్ 23,క్రైమ్ మిర్రర్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బందుకు పిలుపునిచ్చిన రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు చౌటుప్పల్ పట్టణ, మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు బందు విజయవంతమైనట్లు ఏబీవీపీ నాయకులు బాతరాజు కార్తీక్ తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు బతరాజు కార్తీక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 12000 ప్రభుత్వ పాఠశాలలను మూసివేత దిశగా ప్రాణాళికలు రచిస్తుందన్నారు. అలాగే కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు కొమ్ముకాస్తున్నట్లు పేర్కొన్నారు. 25% పేద విద్యార్థులకు అందించాల్సిన ఉచిత విద్యను అందించకుండా ప్రైవేటు విద్యాసంస్థలు అధికారులను మేనేజ్ చేస్తూ స్కూళ్లలో బుక్స్ విక్రయిస్తూ పేద తల్లిదండ్రుల జీవితాలతో చలగాటమాడుతున్నారన్నారు.ప్రవేట్ మాఫియా లాగా తయారవుతున్న ప్రైవేట్ పాఠశాలలకు మద్దతు పలుకుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని లేనిపక్షంలో రానున్న రోజులలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఇంకా అధికంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు దూసరి శివ సాయి, పల్చం రిత్విక్,అభి, కొత్త సాయి, నందగిరి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.. తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

### స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి పాలకమండలిని నియమించాలి

### జీవో నెంబర్ 272ను సవరించి. దొంగ బంగారం రికవరీల పేరుతో స్వర్ణకారులను వేధించకుండా కాపాడాలి

### 50 ఏళ్లు దాటిన స్వర్ణకారులకు నెలకు రూ.5,000-/పింఛన్ మంజూరు చేయాలి

**కోదాడ, జూన్ 23 క్రైమ్ మిర్రర్ :** స్వర్ణకారుల జీవనోపాధి పరిరక్షణకు ప్రత్యేక



కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని. సమస్యల పరిష్కారం కోరుతూ కోదాడ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం తహసిల్దార్ సంతోష్ కిరణ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణకారులు మాట్లాడుతూ. కార్పొరేట్ జ్యువెలరీ సంస్థల వల్ల స్థానిక స్వర్ణకారులు ఉపాధి కోల్పోతున్నారని. స్వర్ణకార సంఘాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు తుంకోజు వీరాచారి, ప్రధాన కార్యదర్శి షేక్ నసీర్ బాబా, కోశాధికారి పాలోజు హనుమంతచారి, ఉపాధ్యక్షులు ఖాసీం, స్వర్ణకార సభ్యులు సుభాచారి, యోగానందం, కరుణాకర్, మాధవాచారి, మునావర్ కృష్ణ, భాస్కర్, జానీ, భాషా, జగదీష్ స్వర్ణకార సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిముక్కల పద్మారావు అకాల మృతి పట్ల వారు తీవ్ర విచారం

### కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కూకట్ పల్లి, జూన్ 23 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ఉద్యమకారుడు గొట్టిముక్కల పద్మారావు ఇటీవల మరణించిన నేపథ్యంలో కూకట్‌పల్లిలోని వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించాడు.పద్మారావు చిత్రపటానికి కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేకానంద, ఎమ్మెల్సీలు నవీన్ రావు, శంభీపూర్ రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. గొట్టిముక్కల పద్మారావు అకాల మృతి పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పద్మారావు కుటుంబ సభ్యులను ఓదార్చిన కేటీఆర్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 బుధవారం 24-6-2026




# వన్ వార్డ్ ఎవరీ డే మయూరి నగర్‌లో పౌర సమస్యలపై సమీక్ష....

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఎమ్మెల్యే శ్రీ అరికేపూడి గాంధీ , జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ మరియు ఇతర అధికారులతో కలిసి కూకట్‌పల్లి జోన్‌లోని మాధాపూర్ సర్కిల్ పరిధిలోని మయూరి నగర్ ను సందర్శించి స్థానిక నివాసితులు, కాలనీ ప్రతినిధులతో సమావేశమై పౌర సమస్యలు మరియు మౌలిక వసతుల అవసరాలపై సమీక్ష నిర్వహించారు.సమావేశంలో సర్వే నెం.172 వద్ద ఆస్తుల స్వాధీనం అనంతరం రోడ్డు విస్తరణ, ఇరుకైన రోడ్ల వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, కొత్త హాస్టల్ భవనాలకు అనుమతుల నియంత్రణ, వీధి కుక్కల నియంత్రణ చర్యలు, సీఆర్‌పీఎఫ్ పరిసరాల్లో నీటి నిల్వ ప్రాంతాల్లో దోమల నివారణ స్ప్రేయింగ్. వంటి అంశాలను సమీక్షించారు.అదేవిధంగా సుభాష్ చంద్రబోస్ నగర్‌లో కేబుల్స్, పొడి చెత్త దహనాన్ని అరికట్టడం, మయూరి నగర్ వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న సీసీ, బీటీ శిథిలాల తొలగింపు, అలాగే మియాపూర్--గండిమైసమ్మ రోడ్డు మరియు డ్రెయిన్ పనులను అవసరమైన నిధులతో సహా హెచ్‌ఎండీఏ నుంచి కార్పొరేషన్‌కు అప్పగించే అంశంపై ప్రతిపాదన పంపాలని సంబంధిత అధికారులకు కమిషనర్ సూచించారు.స్థానికులు తెలిపిన సమస్యలు, సూచనలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్, సంబంధిత శాఖలు మరియు ఏజెన్సీలు సమన్వయంతో పనిచేసి అన్ని సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నరేంద్ర మోడీ



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్ మరియు ప్రధాన కార్యదర్శులు సిద్దాల శ్రీనివాస్, కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ లోని స్వాగత్ గ్రాండ్ దగ్గర శ్యామా ప్రసాద్ బలిదానం గుర్తు చేసుకుంటూ వారికి నివాళులు అర్పించడం జరిగింది. అధ్యక్షులు ముకేష్ ముదిరాజ్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ కన్న కలలు వృథా పోలేదు. "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ చలేంగే" అనే నినాదంతో ఆయన ఏ ఆర్టికల్ 370ని అయితే వ్యతిరేకించారో, మన ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దానిని తొలగించి జమ్మూ కాశ్మీర్‌ను భారతదేశంలో పూర్తిగా విలీనం చేయడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి లభించిందని తెలిపారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవితం మనకు దేశభక్తిని, నిబద్ధతను నేర్పుతుంది. దేశ ప్రయోజనాల ముందు పదవులు, స్వార్థం చాలా చిన్నవని ఆయన నిరూపించారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సోమేశ్వర, గాజుల మధు, మాజీ కార్పొరేటర్ గౌరీ శంకర్, మేకల రవీందర్ రెడ్డి, కిషోర్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు సుల ప్రభాకర్, కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, తుమ్మల రమేష్, రాఘవేంద్ర ముదిరాజ్, యాదగిరి యాదవ్, సత్తయ్య యాదవ్, సాధు వేణుగోపాల్ రెడ్డి, హైందవి రెడ్డి, ఉదయ్, ఆనంద్, నిఖిల్ అమిత్, కృష్ణ ముదిరాజ్, సాధుల నరసింహ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన కళలకు ప్రాణం పోస్తున్న కళాకారులను ఆదరించండి...!

## రావిర్యాలలో ముగిసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర బయలు నాటకం

## వర్షాన్ని కూడ లెక్క చేయకుండా.. నాటకాన్ని తిలకించిన గ్రామ ప్రజలు





**మహేశ్వరం ప్రతినిధి, (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో రావిర్యాలలో గత నాలుగు రోజుల నిర్వహిస్తున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర బయలు నాటక ప్రదర్శన శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి సమాధి తో ముగిసింది.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిర్యాలలో ప్రభుత్వ పాఠశాలలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర బయలు నాటక ప్రదర్శన ను శ్రీ రాఘవేంద్ర స్వామి భజన మండలి వారిచే ప్రదర్శన.. 17 వ .తేదీ రోజు ఘనంగా ప్రారంభించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాలుగు రోజుల పాటు ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చివరి రోజు బ్రహ్మంగారి జీవ సమాధి తో ముగిసింది నాటకంలో ప్రధాన ఘట్టాలు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం, మాదిగ కక్కనికి షాట్ చక్రాల గురించి వివరించడం కడప నవాబుకు జీవిత సత్యాన్ని తెలపడం,చివరికి బ్రహ్మంగారు జీవ సమాధి కావడం గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి.నాలుగు రోజులపాటు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్రను శ్రీ రాఘవేంద్ర స్వామి భజన మండలి వారు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు పురాతన కళలు అంతరించిపోతున్న తరుణంలో తిరిగి కళలను అందరికీ గుర్తు చేస్తూ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్రను ప్రదర్శించడం అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా పాత్రధారులు వేసిన సన్నివేశాలు అందరినీ ఆకర్షించాయి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని కాటం భాస్కర్ సహకారంతో నిర్వహిస్తున్నారు. చివరి రోజు నాటక ప్రదర్శనకు గ్రామంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధులకు శిక్షణ పొందిన పోలీసు సిబ్బందితో సైబరాబాద్ సీపీ సమావేశం....






**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విధుల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన 150 మంది గ్రేహౌండ్స్ పోలీసు సిబ్బందితో మంగళవారం సైబరాబాద్ సీపీ కార్యాలయం ఆడిటోరియంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., సమావేశమయ్యారు.వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బందితో సీపీ మాట్లాడి, శిక్షణలో నేర్చుకున్న అంశాల గురించి తెలుసుకున్నారు. ట్రాఫిక్ విధులను సమర్థవంతంగా నిర్వహించడం, ప్రజలతో మర్యాదగా వ్యవహరించడం, ట్రాఫిక్ నియంత్రణలో పాటించాల్సిన విధానాలపై సూచనలు చేశారు.శిక్షణలో ట్రాఫిక్ నిర్వహణ, ట్రాఫిక్ ఇంజనీరింగ్, చట్టపరమైన అంశాలు వంటి విషయాలపై ఇండోర్, అవుట్‌డోర్ తరగతుల ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే హెల్మెట్ వినియోగం, లేన్ క్రమశిక్షణ, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.ట్రాఫిక్ విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించిన సీపీ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచాలని చెప్పారు. ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతి పోలీసు సిబ్బంది ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై చైతన్యం కల్పించాలని సూచించారు.ఐటీ కారిడార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, అక్కడ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ వర్షాకాలంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సేవాభావంతో, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలకు తక్షణ సహాయం అందించాలని, తద్వారా పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. తమ ప్రవర్తన, పనితీరుతో పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఎస్‌బీ డీసీపీ సుధీంద్ర, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్, సీఏఆర్ ఒ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, ట్రాఫిక్ అడ్మిన్ ఏడీసీపీ నరేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# చెరువుమాదారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు

## "మత్తు వద్దు.. ముద్దుగా బతుకుదాం" అంటూ విద్యార్థుల ప్రతిజ్ఞ..

**క్రైమ్ మిర్రర్ పాలేరు:** నేలకొండపల్లి మండలం చెరువుమాదారం లో యువతను మత్తు పదార్థాల బారి నుండి కాపాడే లక్ష్యంతో చెరువుమాదారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బి. కోటేశ్వరరావు, ఎండి. లతీఫ్ షరీఫ్, పీసీ రాజేష్, హెచ్‌జి శ్రీను, ప్రధానోపాధ్యాయులు ఎం. నరేందర్, పి.ఇ.టి పి. ఉజ్వల, పంచాయతీ కార్యదర్శి బోడ బాషా నాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఏఎస్ఐ బి. కోటేశ్వరరావు మాట్లాడుతూ "గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటివి ఒక్కసారి అలవాటైతే జీవితం నాశనం అవుతుంది. చదువు, ఆరోగ్యం, కుటుంబ పరువు అన్నీ పోతాయి. చెడు స్నేహాలకు దూరంగా ఉండండి. మీ చుట్టూ




ఎక్కడైనా మత్తు పదార్థాల అమ్మకాలు కనిపిస్తే వెంటనే 100కు లేదా మాకు సమాచారం ఇవ్వండి" అని సూచించారు. ఎండి. లతీఫ్ షరీఫ్, పీసీ రాజేష్ కూడా డ్రగ్స్ వల్ల కలిగే చట్టపరమైన చిక్కులను వివరించారు.ప్రధానోపాధ్యాయులు ఎం. నరేందర్ మాట్లాడుతూ "మత్తు పదార్థాలు మెదడు, గుండె, కాలేయం, కిడ్నీలను దెబ్బతీస్తాయి. జ్ఞాపకశక్తి తగ్గి మానసిక రోగాలు వస్తాయి" అని తెలిపారు. పి.ఇ.టి పి. ఉజ్వల విద్యార్థులను క్రీడలు, వ్యాయామం వైపు దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులందరితో "మేము మత్తు పదార్థాల జోలికి వెళ్లం. మా స్నేహితులను కూడా వెళ్లనివ్వం. మంచి భవిష్యత్తు కోసం ఆరోగ్యంగా ఉంటాం" అని ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు "మత్తు వద్దు ముద్దుగా బతుకుదాం" అంటూ పోస్టర్లు, ప్లకార్డులు ప్రదర్శించారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) జిహెచ్ఎంసి 58వ డివిజన్ ప్రశాంతి హిల్స్ లో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో డా. శామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా బాలాపూర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ ఒకే దేశములో రెండు రాజ్యాంగాలు, ఒకే దేశము లో రెండు ప్రధానులు ఉండకూడదని నినదించిన మహానుభావుడు మరియు భారతీయ జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు ప్రముఖ భారతీయ విద్యా వేత్త రాజకీయ మేధావి డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు. ఈ కార్యక్రమనికి బిజెపి ప్రధాన కార్యదర్శి ఇంద్రావతి రవి నాయక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు చేవ్వ శ్రావణ్, జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి ముదిరాజ్, గాజుల మధు, విక్కీసాగర్ రాఘవేందర్ గౌడ్, బిజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 23:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ మంగళవారం సంగారెడ్డిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడి చిన్నారులకు అందిస్తున్న సేవలు, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహార సరఫరా, నిత్యావసర సామగ్రి అందుబాటు, కేంద్రంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం, అవసరమైన సామగ్రి సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని రమేష్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రేమలత, జిల్లా మైనార్టీ అధ్యక్షులు నవాజ్, సంగారెడ్డి టౌన్ అధ్యక్షులు రవి, మునిపల్లి మండల అధ్యక్షులు యూసుఫ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతంతోనే చిన్నారుల ఆరోగ్యకర భవిష్యత్తుకు బాటలు పడతాయని రమేష్ యాదవ్ అన్నారు.

# కెపిహెచ్బి మెట్రో స్టేషన్ వద్ద నూతన పోలీస్ అవుట్ పోస్టు ప్రారంభం

## ప్రజలకు మెరుగైన సహాయాన్ని అందించడమే ఈ ఔట్ పోస్ట్ లక్ష్యం

## కూకట్ పల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రితిరాజ్

**కూకట్ పల్లి, జూన్ 23 (క్రైమ్ మిర్రర్) :** కెపిహెచ్బి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లకు అనుబంధంగా, ప్రజల సౌకర్యార్థం మే లక్ష్యంగా అవుట్ పోస్ట్ ను ప్రారంభించామని కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రితిరాజ్ అన్నారు. ఈ ఔట్ పోస్టును మంగళవారం కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) రితిరాజ్ చేతుల మీదుగా మంగళవారం మెట్రో స్టేషన్ వద్ద పోలీస్ అవుట్‌పోస్ట్ ను ప్రారంభించారు. అనంతరం డిసిపి రితిరాజ్ మాట్లాడుతూ కెపిహెచ్బి మెట్రో స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పోలీసుల ఉనికిని పెంచడం, ప్రజల భద్రతను బలోపేతం చేయడం, అత్యవసర స్పందన సమయాన్ని మెరుగుపరచడం, ప్రయాణికులకు, సాధారణ ప్రజలకు మెరుగైన సహాయాన్ని అందించడం అనే లక్ష్యాలతో ఈ పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సుదర్శన్, ఏసీపీ లు నరేష్ రెడ్డి, రవి కిరణ్ రెడ్డి, అలాగే కూకట్‌పల్లి, కెపిహెచ్బి, అల్లాపూర్ పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓలు, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఫిరోజ్‌గూడ శ్మశానవాటికకు సరికొత్త రూపు

**సౌకర్యాల కల్పనకు వేగంగా సుందరీకరణ పనులు**

**డివిజన్ ప్రజలకు మరింత మెరుగైన వసతులే లక్ష్యం**

**మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్, జూన్ 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడ శ్మశానవాటికలో చేపడుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మంగళవారం శ్మశానవాటికలో జరుగుతున్న పనులను బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. శ్మశానవాటికను ఆధునిక వసతులతో తీర్చిదిద్దుతూ ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్మశానవాటికకు వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అంత్యక్రియల సమయంలో కుటుంబ సభ్యులు, బంధువులు సౌకర్యవంతంగా ఉండేందుకు విశాలమైన హాల్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. అలాగే కూర్చునేందుకు ప్రత్యేకంగా మార్బుల్ బెంచీలు, విశ్రాంతి ప్రాంతాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా మహిళలు, పురుషుల కోసం విడివిడిగా స్నానాల గదులు, వాష్‌రూమ్‌ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ శ్మశానవాటిక పరిసరాలను అందంగా తీర్చిదిద్దే పనులు జరుగుతున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ప్రజలకు అవసరమయ్యే మరిన్ని సౌకర్యాలను కూడా దశలవారీగా కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. శ్మశానవాటిక అనేది ప్రతి కుటుంబానికి అవసరమయ్యే ప్రజా సదుపాయమని, అలాంటి ప్రదేశాల్లో మౌలిక వసతులు మెరుగుపడటం ద్వారా ప్రజలు ఇబ్బందులు లేకుండా అంత్యక్రియల కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని రవీందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, అన్ని పనులు ప్రమాణాలకు అనుగుణంగా పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్‌గూడ బస్తి వ్యవస్థాపకులు ఎడ్ల సదానంద్, పి. యాదయ్య, నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల కవిత, స్థానిక బస్తి వాసులు మల్లారెడ్డి, ఎడ్ల అశోక్, వై. సత్యనారాయణ, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారు శ్మశానవాటిక అభివృద్ధి పనులను స్వాగతిస్తూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

# ఇందిర మహిళా శక్తి ద్వారా మహిళలకు ఆర్థిక బలం

**ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, జూన్ 23 (క్రైమ్ మిర్రర్) :** మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, సాధికారతను లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "ఇందిర మహిళా శక్తి" కార్యక్రమంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్‌లో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి, ఆర్థిక పురోగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాలతో పాటు సమాజ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించాలని సూచించారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన మహిళకు చేరేలా అందరూ కృషి చేయాలని కోరారు. చీరలు అందుకున్న మహిళలు ప్రభుత్వానికి, కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సంతోష్, సౌందర్య, సురేఖతో పాటు పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారి సంక్షేమానికి తోడ్పడే ఇందిర మహిళా శక్తి కార్యక్రమం మహిళల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.



# అఖండ భారత్ ఆశయ సాధనతో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఘనమైన నివాళ్లు:

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ దేశ ఐక్యత, అఖండత కోసం శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం అనన్య సామాన్యమైనదని కొనియాడారు. "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండకూడదు" అని కాశ్మీర్ పూర్తి విలీనం కోసం ఆయన పోరాడి ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. వారి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని, శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చూపిన మార్గంలో దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ విస్తరించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని, తద్వారా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయమైన అఖండ భారత్ నిర్మాణ దిశగా మనమంతా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఆయన ఆశయ సాధనకు,దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు.కార్యక్రమం అనంతరం పోలింగ్ బూత్‌ల వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాలేరు బీజేపీ ఇన్చార్జి నున్న రవికుమార్ సినియర్ నాయకులు బొవనసి దుర్గారావు, షరీఫుద్దీన్, సూరేపల్లి జ్ఞాన రత్నం, మల్లబోయిన గోవిందరావు, పురాణం దివాకర్, కట్ట అప్పారావు పిట్టల సూరిబాబు మూడు శీను చెరుకుపల్లి వెంకట్, మురళి వీరబాబు,మండల పార్టీ నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 25 నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సర్వే కార్యక్రమానికి సంబంధించి బూత్ లెవల్ అధికారులకు, బూత్ లెవల్ ఏజెంట్ల కు బడంగ్‌పేట్ సర్కిల్-16 పరిధిలోని ప్రజాభవన్‌లో మంగళవారం నాడు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓటరు జాబితా మ్యాపింగ్, ప్రోజెనీ మ్యాపింగ్, ఇంటింటి సర్వే, అర్హులైన ఓటర్ల గుర్తింపు, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన, వలస వెళ్లిన మరియు డూప్లికేట్ ఓటర్ల వివరాల పరిశీలన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఖచ్చితమైన మరియు పారదర్శకమైన ఓటరు జాబితా తయారీలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్రను వివరించారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఓటర్ల ముసాయిదా జాబితా తయారీలో మరియు మరణించిన వారు, వలస వెళ్లిన వారిని గుర్తించడంలోనూ అలాగే ఫారం 6, 7, 8 ఓటరు దరఖాస్తులను సేకరించడంలో బీఎల్‌ఓలకు సహాయ సహకారాలు అందిస్తూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బీఎల్‌ఏలు కీలక పాత్ర గురించి వివరించారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో బీఎల్‌ఏ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్లు ప్రతాప్ రెడ్డి, సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ ఏజెంట్ల పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా రాయపూడి రామారావు ఏకగ్రీవం

**ఆర్యవైశ్య సంఘం హర్షం.. మంత్రి పొంగులేటికి, నాయకులకు కృతజ్ఞతలు**



**క్రైమ్ మిర్రర్ పాలేరు :** నేలకొండపల్లి:నేలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా రాజారామ్ పేట సర్పంచ్ రాయపూడి రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మన ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఈ పదవి చేపట్టడంపై ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేసింది.నేలకొండపల్లి పట్టణ మరియు మండల ఆర్యవైశ్య సంఘం తరపున రాయపూడి రామారావుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు రేగూరి హనుమంతరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగుబండి శ్రీనివాసరావు, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి, వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్రహ్మణ్యం, మాజీ వర్తక సంఘ అధ్యక్షులు యర్రా నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ అవకాశం కల్పించిన సర్పంచులకు, తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, క్యాంప్ ఇంచార్జ్ తుంబుర్ దయాకర్ రెడ్డి కి, మండల అధ్యక్షులు కొడాలి గోవిందరావుకి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూస సీతారాములు కి, మండల మరియు జిల్లా నాయకులకు ఆర్యవైశ్య సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులపై ప్రేమ ఉంటే రాజకీయాలు కాదు, వారి సమస్యలపై పోరాడాలి

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**




**కూకట్ పల్లి, జూన్ 23 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు అందలేదనే కారణంతో ఏబీవీపీ మంగళవారం బంద్‌కు పిలుపునివ్వడం విచారకరమని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన నీట్ పేపర్ లీక్ ఘటనపై ఎందుకు నోరు మెదపలేదని అన్నారు.విద్యార్థులు ఆందోళనకు గురైనప్పుడు ఎన్ టి ఏ వైఫల్యాల వల్ల వారి కలలు చిద్రమైనప్పుడు ఏబీవీపీ నాయకులు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఎందుకు ఎన్ టి ఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేయలేదు? ఎందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని, ప్రధాని నరేంద్ర మోదీని ప్రశ్నించలేదని అన్నారు.తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరపున మేము స్పష్టంగా చెబుతున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తూ, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆధునిక సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తోందని, విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధే మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు.ఏబీవీపీ నాయకులు నిజంగా విద్యార్థుల పక్షాన ఉంటే, ప్రతి సంవత్సరం జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, అనవసర రాజకీయ డ్రామాలకు బదులుగా విద్యార్థుల హక్కుల కోసం కలిసి పోరాడాలని, విద్యార్థుల ప్రయోజనాల కోసం ఎన్ ఎస్ యు ఐ ఎప్పటికీ ముందుంటుందని అన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధం పై అవగాహన

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యాంటీ డ్రగ్ పై ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ బి.ఉపేందర్ రావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తులు, కుటుంబాలు విద్యార్థులపై తీవ్ర దుష్ప్రభావాల కలుగుతున్నాయని అన్నారు. మాదకద్రవ్యాల వల్ల ఆరోగ్య, సామాజిక మరియు ఆర్థిక పరమైన నష్టాలు సంభవిస్తాయని తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# బీరంగూడను ముంచేసిన వరద.. సెల్లార్లలో జలసమాధి అయిన కార్లు..!

- బీరంగూడలో బహిర్గతమైన పట్టణాభివృద్ధి బండారం!
- నీటిలో మునిగిన కార్లు.. ఆందోళనలో వాహన యజమానులు
- చెరువులు కబ్జా చేస్తే.. సెల్లార్లు చెరువులుగా మారడం సహజమే!
- లక్షలు పెట్టి ఫ్లాట్లు కొంటే.. వరదలో పడవ ప్రయాణం చేయాల్సిన దుస్థితి!
- అనుమతులు ఇచ్చినప్పుడు మౌనం.. వరద వచ్చినప్పుడు పర్మిషన్ల కథ!
- డ్రైనేజీ లేకుండా అభివృద్ధి చేస్తే.. ప్రజలే మూల్యం చెల్లించాలి!
- నీటిలో కార్లు మునిగితే.. బాధ్యత ఎవరిది?
- వరదలో చిక్కుకున్న ప్రజలకు సాయం కంటే సాకులే ఎక్కువ!
- ప్రజలు బిక్కుబిక్కుమంటుంటే.. అధికారులు ఫైళ్లలోనే వరద నియంత్రణ!
- సెల్లార్లలో కార్లు కాదు.. అధికారుల నిర్లక్ష్యమే మునిగిపోయింది!
- హైడ్రా ఎక్కడ..? అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎప్పుడు?
- ప్రతి వర్షానికి ఇదే కథ.. శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించదు!







పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 23: మంగళవారం తెల్లవారుజామున ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు బీరంగూడ--కిష్టారెడ్డిపేట్ ప్రధాన రహదారిపై ఉన్న పలు 3 అపార్ట్‌మెంట్‌ల సెల్లార్లు పూర్తిగా జలమయమయ్యాయి. మూడు అపార్ట్‌మెంట్‌ల సెల్లార్లలో భారీగా వర్షపు నీరు చేరడంతో అవి చెరువులను తలపిస్తున్నాయి. సెల్లార్లలో పార్క్ చేసిన సుమారు 20 నుంచి 30 కార్లు పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో వాహన యజమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.నవ్య ప్రైడ్ అపార్ట్‌మెంట్ నివాసితుల కథనం ప్రకారం, రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు వెచ్చించి ఇటీవలే ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి 2 గంటల నుంచి తిండి, తాగునీరు, నిద్ర లేక అవస్థలు పడుతున్నామని, ఉద్యోగాలకు కూడా వెళ్లలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులపై నివాసితుల. తీవ్ర ఆరోపణలు చేశారు. నీటిని తొలగించేందుకు వచ్చిన అధికారుల వాహనాలకు డీజిల్ ఖర్చు కూడా తమతోనే భరింపజేశారని నివాసితులు ఆరోపించారు. జీహెచ్ఎంసీ వాహనం వచ్చినప్పటికీ తమకు ఆశించిన సహాయం అందలేదని, అపార్ట్‌మెంట్‌లోకి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయని చెప్పారు. కనీసం తాగునీటి బాటిళ్లు కూడా అందించలేదని వాపోయారు. మంచినీటి కనెక్షన్ కోసం రూ.10 లక్షలు లంచం అడిగినట్లు కొందరు నివాసితులు ఆరోపించారు. తాము షుగర్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నప్పటికీ అధికారులు పరిస్థితిని అర్థం చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మిషన్ లేదని ఇప్పుడు చెబుతున్నారని ఇది పర్మిషన్ అడిగే సమయమా అని అధికారులను నిల దీశారు. అపార్ట్‌మెంట్‌కు అనుమతులు లేవని అధికారులు ఇప్పుడు చెప్పడం ఆశ్చర్యకరమని, పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణాలు ఎలా జరిగాయని నివాసితులు ప్రశ్నించారు. వరదకు అక్రమ కబ్జాలే కారణమని వారు ఆరోపించారు.రాఘవేంద్ర కాలనీ వైపు నుంచి భారీగా వచ్చిన వరద నీరు అపార్ట్‌మెంట్ ప్రహరీ గోడను కూల్చి సెల్లార్లలోకి ప్రవేశించిందని నివాసితులు తెలిపారు. పైభాగాల్లో భూములు కబ్జా చేసి రోడ్లు నిర్మించడం వల్ల సహజ నీటి మార్గాలు మూసుకుపోయి వరద తమ కాలనీలను ముంచెత్తిందని ఆరోపించారు. ఈ అంశంపై హైడ్రా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సెల్లార్లలోని నీటిని తొలగించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.



## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలో ఫీజులు నియంత్రించాలి: ఏబీవీపీ డిమాండ్

### ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల బంద్ విజయవంతం...

మహేశ్వరం ప్రతినిధి ( క్రైమ్ మిర్రర్: రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలో ఫీజులు నియంత్రించాలని మంగళ వారం ఏబీవీపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పాఠశాల బంద్ పిలుపునిచ్చారు దీనిలో భాగంగా ఏబీవీపీ మహేశ్వరం మండలం కేంద్రంలోని ప్రైవేట్ కార్పొరేట్ ప్రభుత్వ పాఠశాలను బంద్ ను పాటించారు ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపెడుతుందన్నారు విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఎంఈఓ డీఈవో పోస్టులతో పాటు టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో విచ్చలవిడి దోపిడిని అరికట్టే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని (చీవజూ 2020 )అమలు చేయాలని, గురుకుల పాఠశాలకు పక్క భవనాలు నిర్మించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా బందుకు పిలుపును ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఆల్ ఇండియా కలామచ్ కో కన్వీనర్ మణికంఠ,ఏబీవీపీ మహేశ్వరం నగర కార్యదర్శి రాజేష్, ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రెటరీ రాఘవేందర్,ఏబీవీపీ మహేశ్వరం నాయకులు వంశీ,సయ్యద్ ,అభిలాష్ ప్రణీత్, రోహిత్, సిద్దు,చరణ్,సాయి కార్తీక్,ఉదయ్, హర్ష,తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చలో భువనగిరి సమరభేరి సభను విజయవంతం చేయండి: రమేష్ యాదవ్



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 23: జూలై 5న భువనగిరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో భువనగిరి సమరభేరి సభ ను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు రవి నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డి ఐబీలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు అణగారిన వర్గాల హక్కుల సాధన లక్ష్యంగా ఈ సమరభేరి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత కోసం జరుగుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలు, యువత, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా నాయకురాలు ప్రేమలత, జిల్లా మైనార్టీ అధ్యక్షులు నవాజ్, మునిపల్లి మండల అధ్యక్షులు యుసుబు, నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో విత్తన మేళా

నూతనకల్ ( క్రైమ్ మిర్రర్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విత్తన మేళా కార్యక్రమం మండలంలోని మిర్యాల, దిర్శనపల్లి తాళ్ళసింగారం రైతు వేదికల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయటం ద్వారా అధిక దిగుబడులను పొందవచ్చు అని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఏడు రకాల సన్నధాన్యాన్ని పండించి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా పొందాలని కోరారు .మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు అవసరమైన ఇతర ధ్రువపత్రాలను సంబంధిత డీలర్‌కు సమర్పించి విత్తనాలను కొనుగోలు చేయాలని తెలియజేశారు. సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈనాడు కార్యక్రమంలో సాయి ప్రసాద్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.




## 12 సంవత్సరాల మోడీ పాలనలో ప్రజలకు కష్టాలు తప్ప ఒరిగిందేమీ లేదు

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



భువనగిరి, జూన్ 23(క్రైమ్ మిర్రర్ ): కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తయిన ప్రజల జీవితాల్లో మార్పు లేవని ప్రజలకు మేలు కంటే కష్టాలే ఎక్కువగా ఎదురయ్యాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా విమర్శించారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సీపీఎం భువనగిరి మండల కమిటి ఆధ్వర్యంలో " 12 సంవత్సరాల మోడీ పాలన – వైఫల్యాలు " పై సదస్సు జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మోడీ ఎన్నికల ముందు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన హామీ అమలు కాలేదని దేశంలో నిరుద్యోగ సమస్య మరింత పెరిగిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రైవేటీకరణ చేయడం వల్ల శాశ్వత ఉద్యోగ అవకాశాలను తగ్గిపోయాయని విమర్శించారు. యువత ఉపాధి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.వ్యవసాయ రంగంలో రైతులు, వ్యవసాయ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరలు పెరగడంతో సాగు ఖర్చులు భారీగా పెరిగాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా మారిందని తెలిపారు.నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరిగిందని పేదలు, మధ్యతరగతి కుటుంబాల పోషణకే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జీఎస్టీ, నోట్ల రద్దు వంటి నిర్ణయాల వల్ల చిన్న వ్యాపారులు, చిరు వ్యాపారులు, అసంఘటిత రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. సంపద కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, పేదరికం, అసమానతలు రోజు రోజుకు పెరుగుతున్నాయని అన్నారని. మోడి నాలుగు లేబర్ కొడ్ల ను, విబి- జీ రాంజీ చట్టం, విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లు ద్వారా అన్ని వర్గాల ప్రజలు మోసం చెస్తున్నారని విమర్శించారు. మోడి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు తిరుగు బాటు చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, లావుడియ రాజు, వడ్డెబోయిన వెంకటేష్, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, మోటే ఎల్లయ్య , కొండపురం యాదగిరి, మద్యపురం బాల్ నర్సింహ, కళ్లెం లక్ష్మి నరసయ్య, శాఖ కార్యదర్శులు బోడ ఆంజనేయులు, ఏదునూరి వెంకటేష్, కొల్లూరి సిద్ధిరాజు, కడారి కృష్ణ, నాయకులు నరాల చంద్రయ్య, దయ్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో భువనగిరి సమరభేరి సభను విజయవంతం చేయండి: నవాజ్

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 23: జూలై 5న భువనగిరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో భువనగిరి సమరభేరి సభ ను విజయవంతం చేయడానికి సంగారెడ్డి లో ఆ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళవారం సంగారెడ్డి లో ఇంటింటికి తిరుగుతూ సభకు రావాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ నవాజ్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు అణగారిన వర్గాల హక్కుల సాధన లక్ష్యంగా ఈ సమరభేరి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత కోసం జరుగుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలు, యువత, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిఆర్పి రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రేమలత, మున్‌పల్లి మండల అధ్యక్షుడు యూసుఫ్, సంగారెడ్డి టౌన్ అధ్యక్షుడు రవి, సీనియర్ నాయకుడు గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# భరోసా కేంద్రాల సేవల బలోపేతానికి అన్ని శాఖల సమన్వయం అవసరం

### బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా కృషి చేయాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మహిళలు, చిన్నారులపై జరిగే హింస, వేధింపులు, లైంగిక దాడుల కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు, సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా భద్రత విభాగం ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ కార్యాలయంలోని భరోసా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో, పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి విశ్వనాథ్ కులకర్ణి, ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి సాయి మేఘనా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..లైంగిక దాడులు, వేధింపుల వంటి ఘటనలకు గురైన మహిళలు, చిన్నారులకు ఒకే చోట వైద్య, న్యాయ, మానసిక, పునరావాస సేవలు అందించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. బాధితులకు అవసరమైన వైద్య పరీక్షలు, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, స్టేట్‌మెంట్ నమోదు, పునరావాసం, పరిహారం వంటి సేవలను ఎలాంటి ఆలస్యం లేకుండా, సమగ్రంగా అందించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో 2021 నుంచి 2026 వరకు భరోసా కేంద్రం పరిధిలో పోక్సో, అత్యాచారం, మహిళలు చిన్నారులపై జరిగిన కేసులు మొత్తం 806 నమోదైనట్లు తెలిపారు. వీటిలో 16 కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారయ్యాయని వెల్లడించారు. అలాగే బాధితులకు 1.68 కోట్లకు పైగా పరిహారం అందించినట్లు పేర్కొన్నారు. పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా పోలీసులు, ప్రాసిక్యూషన్ అధికారులు, వైద్య శాఖ, ఫోరెన్సిక్ నిపుణులు, భరోసా కేంద్రం సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. కేసుల దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, న్యాయపరమైన చర్యల్లో అన్ని శాఖల సమిష్టి కృషి వల్లే నిందితులకు శిక్షలు పడుతున్నాయని అన్నారు. కేసుల విచారణలో సాంకేతిక ఆధారాలు, వైద్య నివేదికలు, బాధితుల వాంగ్మూలాలు అత్యంత కీలకమని, వాటిని నాణ్యతతో, నిర్దిష్ట గడువులో కోర్టుకు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దర్యాప్తు ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాల నివారణకు గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థులకు పోక్సో చట్టం, బాలల హక్కులు, బాల్య వివాహాల దుష్పరిణామాలు, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు వంటి అంశాలపై, నిరంతర అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. లైంగిక వేధింపులు, దాడులకు గురైన బాధితులు భయపడకుండా, ముందుకు వచ్చి ఫిర్యాదు చేసేలా ప్రోత్సహించాలని, ప్రభుత్వం అందించే పరిహారం పథకాలపై కూడా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. బాధితులు న్యాయ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, అన్ని శాఖలు మానవత్వంతో స్పందించాలని, బాధితుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం అందుతుందని, ప్రతి కేసులో నిందితులకు చట్టపరమైన శిక్షలు పడేలా, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు. సమావేశంలో భరోసా కేంద్రం పనితీరు, బాధితులకు అందిస్తున్న సేవలు, కేసుల పురోగతి, న్యాయపరమైన చర్యలు, పరిహారం పంపిణీ, పునరావాస కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బాధితులకు ఆర్థిక సహాయం, న్యాయ సహాయం, మానసిక పరిరక్షణ, పునరావాసం కల్పించడంలో భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తోందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్ కుమార్, ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ మంజుల, భరోసా ఇన్‌చార్జ్ ఎస్ఐ అమ్రిన్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ నళిన, వైద్య శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, న్యాయ విభాగ ప్రతినిధులు, భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## అంకం శ్రీనివాస్ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బండ్లగూడ జాగీర్ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ నేతని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంకం శ్రీనివాస్ ని శాలువాతో సత్కరించిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిం చారు. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, బీసీ వర్గాల సంక్షేమానికి ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని అంకం శ్రీనివాస్ నేత కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలీస్ స్టేషన్ల పనితీరుపై డీఐజీ సమీక్ష

### పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి

### ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలి: ఎల్.ఎస్. చౌహాన్



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ జూన్ 23:** వార్షిక తనిఖీలలో భాగంగా జోగులాంబ జోన్-7 డీఐజీ, చార్మినార్ జోన్-6 ఇన్‌చార్జ్ ఎల్.ఎస్. చౌహాన్ మంగళవారం సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్, సీసీఎస్, హత్నూర పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసిన డీఐజీ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, మిస్సింగ్ కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి త్వరితగతిన చేధించాలని ఆదేశించారు. సీసీటీఎన్ఎస్-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్ వంటి సాంకేతిక వ్యవస్థలపై పూర్తి అవగాహన పెంపొందించుకుని నేరాల నియంత్రణలో సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా విని తగిన పరిష్కారం చూపుతామనే భరోసా కల్పించాలని తెలిపారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు ఫైళ్లను నిర్ణీత గడువులోగా సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా పరిశ్రమలకు కేంద్రంగా ఉండటంతో ఆర్థిక, ఆస్తి సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధిక నేరాలు నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్‌హెచ్‌వోలకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ కోసం కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజూ వాహనాల తనిఖీలు చేపట్టి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన డీఐజీ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్ల నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ తనిఖీలలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కళ్లెం లక్ష్మారెడ్డి



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** భారత ప్రభుత్వం మరియు భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్లెం లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని ఆయన తెలిపారు. గతంలో వివరాల నమోదు ప్రక్రియలో పాల్గొన్న వారు కూడా బీఎల్ఓలు ఇంటికి వచ్చినప్పుడు తమ ఓటరు వివరాలను మరోసారి పరిశీలించి, ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. ఇంటి వద్దకు వచ్చే బీఎల్ఓ అధికారులు పాత ఫొటోతో కూడిన వివరాల నమోదు ఫారం అందజేస్తారని, అందులోని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన సమాచారాన్ని పూర్తి చేసి, పాస్‌పోర్టు సైజు ఫొటోను జతచేసి బీఎల్ఓ అధికారులకు తిరిగి అందజేయాలని తెలిపారు. ఫారంపై ఓటరు మరియు బీఎల్ఓ అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. కొత్త ఓటర్లు తమ తల్లిదండ్రుల ఓటరు వివరాలకు అనుసంధానం చేసుకుని నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఓటరు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కళ్లెం లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

# ఘనంగా మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మండల మాజీ విద్యాధికారి నిరంజన్ పదవీ విరమణ కార్యక్రమం



**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మండల మాజీ విద్యాధికారి నిరంజన్ పదవీ విరమణ కార్యక్రమాన్ని అల్కాపూర్‌లోని ఇన్ఫినిటీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణుగౌడ్, బీజేపీ నాయకులు అంజన్‌కుమార్‌గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంజన్ తన సేవా కాలంలో విద్యాఅభివృద్ధికి చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం ఆయన చూపిన కట్టుబాటు నాయకత్వం లక్షణాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ వర్సిటీ, ఆస్కి ల మధ్య అవగాహన ఒప్పందం

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఆస్కి), హైదరాబాద్ ల మధ్య ఒక అవగాహనా ఒప్పందం కుదిరింది. వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సమక్షంలో రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, ఆస్కి రిజిస్ట్రార్, సెక్రటరీ డాక్టర్ ఓ పీ సింగ్ లు ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి పరస్పరం మార్చుకున్నారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి కి సంబంధించిన అంశాల లో మానవ వనరుల శిక్షణ, అభివృద్ధి, యాజమాన్య పద్ధతులు, ఆధునిక పరిపాలన విధులు, పద్ధతులు, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ తదితర అంశాలలో కలిసి పని చేయాలని ఇరు సంస్థ లు నిర్ణయించాయి. ఈ ఒప్పందం ప్రకారం వ్యవసాయ వర్సిటీ కి సంబంధించిన వివిధ కళాశాలల అసోసియేట్ డీన్స్, ప్రాంతీయ పరిశోధన కేంద్రాల అసోసియేట్ డైరెక్టర్స్ ఆఫ్ రీసెర్చ్ , ఇతర ఉన్నతాధికారులకి ఆస్కి లో జూలై 13-15 తేదీల మధ్య సీనియర్ మేనేజ్ మెంట్ , ఎగజిక్యూటివ్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఈ ఒప్పంద కార్యక్రమం లో ఆస్కి సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ డైరక్టర్ వి.ఉషారాణి, పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి, వర్సిటీ మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సంచాలకులు అయ్యంగార్ పాల్గొన్నారు.



## ఆస్తి కోసం కన్నతండ్రిపై కొడుకు దాడి

### రాజేంద్రనగర్ పిఎస్ లో ఫిర్యాదు



**గండిపేట(క్రైం మిర్రర్):** ఆస్తి వ్యామోహం బంధాలను మరుంపజేస్తోంది. కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రినే ఆస్తి కోసం ఓ కొడుకు విచక్షణారహితంగా కొట్టిన ఘటన ఉప్పరపల్లి గ్రామంలో వెలుగుచూసింది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం... ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అనంత్ రెడ్డికి గ్రామంలో 31 గుంటల భూమి ఉంది. ఆయనకు రవికాంత్ రెడ్డి, ఓం రెడ్డి అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. అనంత్ రెడ్డి తనకున్న భూమిలో 300 గజాల స్థలాన్ని భవిష్యత్తు అవసరాల కోసం తన పేరిట ఉంచుకుని, మిగిలిన భూమిని ఇద్దరు కొడుకులకు న్యాయంగా, సమానంగా పంచి ఇచ్చాడు. తండ్రి తన భాగాన్ని సమానంగా పంచినప్పటికీ, చిన్న కొడుకు ఓం రెడ్డి దురాశకు తెగబడ్డాడు. తండ్రి తనకోసం దాచుకున్న 300 గజాల భూమిని కూడా తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలంటూ గొడవకు దిగాడు. ఈ క్రమంలో "నిన్ను చంపేస్తా" అంటూ కన్నతండ్రిపై పిడిగుద్దులతో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఎలాగైనా ఆ 300 గజాల భూమిని కబ్జా చేయాలని ఓం రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. కన్నకొడుకు చేసిన దాడితో తీవ్ర మనస్తాపానికి గురైన తండ్రి అనంత్ రెడ్డి... చివరకు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించాడు. తనపై దాడి చేసి, భూమిని లాక్కోవాలని చూస్తున్న చిన్న కొడుకు ఓం రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 బుధవారం 24-6-2026

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడంలో బీఎల్ఏల పాత్ర కీలకం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా ఎస్ఐఆర్ శిక్షణ శిబిరం

## ఓటర్ల జాబితా సవరణపై బూత్ లెవెల్ ఏజెంట్లకు సమగ్ర అవగాహన కల్పించిన కాంగ్రెస్ నాయకత్వం




**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం, ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండడం ఎన్నికల ప్రక్రియ విజయవంతానికి కీలకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి అవగాహన మరియు శిక్షణ శిబిరం మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గా కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఎన్నికల సంఘం చేపడుతున్న అత్యంత ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి వ్యక్తి పేరు నమోదు కావడంతో పాటు, అనర్హ పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర సవరణలు ఖచ్చితంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుని వారికి అవసరమైన సమాచారం అందించాలని సూచించారు. అనంతరం లివిజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బీఎల్ఏలకు సమగ్ర శిక్షణ అందించారు. ఓటర్ల జాబితా సవరణ విధానం, దరఖాస్తుల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింపు, అభ్యంతరాల పరిష్కారం వంటి అంశాలను వివరంగా తెలియజేశారు. ప్రతి బూత్ స్థాయిలో ఖచ్చితమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయడంలో బీఎల్ఏల పాత్ర ఎంత కీలకమో వివరించారు. లిఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటర్ల జాబితా పరిశుభ్రత అత్యంత అవసరమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు బీఎల్ఏలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, కొత్త ఓటర్ల నమోదును ప్రోత్సహించాలని కోరారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. శిక్షణా శిబిరంలో పాల్గొన్న బీఎల్ఏలు ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన పలు సందేహాలను నాయకులను అడిగి నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితా సవరణపై పూర్తి స్థాయి అవగాహన లభించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, హ్యాండ్లూమ్స్ నెంబర్ అనిత కిషోర్ కుమార్, ముంగి జైపాల్ రెడ్డి, జలపల్లి నరేందర్, రాచమల్ల సిద్దేశ్వర గణేష్ గుప్తా, సానం శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ధనంజయ్, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోట వేణు గౌడ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు......

# జర్నలిస్ట్ కణతాల వెంకటేశ్వర్లకు పితృవియోగం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్టు కణతాల వెంకటేశ్వర్లు ( క్రైమ్ మిర్రర్ దినపత్రిక జిల్లా రిపోర్టర్ ) వారి తండ్రి కణతాల పుల్లయ్య (65) ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కణతాల పుల్లయ్యకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. జర్నలిస్టు కణతాల వెంకటేశ్వర్లు కి పితృవియోగం పట్ల టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి , గరిడేపల్లి వెంకటేశ్వర్లు (నవతెలంగాణ ), తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) జిల్లా అధ్యక్షులు జి నాగ స్వామి జర్నలిస్టులు సయ్యద్ ఖాసిం(అక్షిత తెలుగు దినపత్రిక ) తాళ్లపల్లి అశోక్ (యువగళం పత్రిక) ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కణతాల పుల్లయ్య కు కాంగ్రెస్ నాయకులు సిపిఎం, బి ఆర్ ఎస్ నాయకులు డివైఎఫ్ఐ నాయకులు జర్నలిస్టులు నివాళులర్పించారు.

# అత్తాపూర్‌లో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ఘనంగా నిర్వహణ



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** జనసంఘ్ వ్యవస్థాపకులు, ప్రముఖ జాతీయవాది డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్‌గూడ చౌరస్తాలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశ ఐక్యత, జాతీయ సమగ్రత కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, దేశభక్తి భావాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కొమురయ్య, సెన్సార్ బోర్డు సభ్యుడు బోస్‌పల్లి ప్రతాప్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గార్డెన్ సుధాకర్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ విజయ్‌కుమార్, జయానంద్ రెడ్డి, నల్లింగ్ రమేష్, సిద్దేశ్వర్, కిరణ్ జీ, రాజు, వెంకటరెడ్డి, శివరాజ్ గౌడ్, శశికాంత్ శర్మ, ఎస్‌బీ హరినాథ్, సతీష్, శేఖర్ శెట్టి, శ్రీనివాస్, అనిల్, రాము, అమృత్, సాయి, ప్రవీణ్, విజయ్ రావత్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ మండల పరిధిలోని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తా

## రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట(క్రైం మిర్రర్): శంషాబాద్ మండల పరిధిలోని ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టాసారిస్తు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని శంకరాపురం గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు మంగళవారం ఆయన నివాసానికి చేరుకోని తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఎన్నో ఏళ్లుగా గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక స్కూల్ పిల్లలు, గ్రామస్తులు అందరూ చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. పెద్ద గోల్కొండ, బహదూర్‌గూడ, అమిదుల్లానగర్, సంఘీగూడ, శంకరాపూర్, బురుజుగడ్డ తండా, షాపూర్ తండా నుంచి దాదాపు 9 గ్రామాల నుంచి బయలుదేరే పాలమాకుల మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక సతమతమువుతన్నామని వివరించారు. వర్షాల కారణంగా స్కూల్ పిల్లలు సరైన బస్సు సౌకర్యం లేక ట్రాక్టర్, డీసీఎంలలో బయలుదేరడం జరుగుతుందన్నారు. దీంతో సమయానికి చేరుకోలేపోతున్నారన్నారు. పేద, మధ్య తరగతికి చెందిన తాము ప్రభుత్వ పాఠశాలలో చదివించే తాము ఆటోలో పింపించడానికి డబ్బులు వేచ్చించలేకపోతున్నామన్నారు. ఎన్నిసార్లు స్థానిక నాయకులకి, అధికారులకు సమస్య వివరించిన పట్టించుకోవడం లేదని సూచించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వీలైనంత త్వరగా ఆర్‌టీసీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బస్సు సౌకర్యం కల్పించేందుకు తనవంతుగా కష్టపడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు.

# అఖండ భారతావని కోసం అవిశ్రాంతంగా పోరాడి అమరుడైన మహనీయుడు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ

## రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** అఖండ భారతావని కోసం అవిశ్రాంతంగా పోరాడి అమరుడైన మహనీయుడు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దేశ ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన భారతమాత ముద్దుబిడ్డ, జన్ సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్బంగా శ్రీరాంనగర్‌లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హజరై నివాళులు అర్పించారు. అనంరతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి అడుగుజాడలో నడుచుకోని వారి ఆశలక్ష్యాలకు సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్, సీనియర్ నాయకులు జోగు రవి, మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికె జనార్ధన్, శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్ గౌడ్, తలారి చిన్న, ఎల్.వి.రెడ్డి, పాతలవత్ రామారావు, ఆదిముల చంద్రశేఖర్, మాజర్‌భాయ్, మహేశ్వర్‌రెడ్డి, బాలు, రాంబాబు, వెంకటరమణ, సత్యనారాయణ, శివరెడ్డి, ఓం, భానుప్రకాష్, దత్తాత్రేయ, కళ్యాణ్, నాగేందర్, భాస్కర్, కృష్ణ, పి.రవి, చెన్న బసవపాండు, బొమ్మరాజు నర్సింహ్మా, జగన్, దినకర్, పద్మశాలు పురంసంతు, మధుసూధన్‌రెడ్డి, ఎన్ను శంకర్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ వర్సిటీ లో రైతు ఆదాయ భద్రత పై మేధో మధన సదస్సు




**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం మంగళవారం రైతు ఆదాయ భద్రత-మార్గాలు, ప్రత్యామ్నాయ విధానాలు అన్న అంశం పై ఒక విస్తృత స్థాయి సదస్సు నిర్వహించింది. వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో విశ్వ విద్యాలయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు,వ్యవసాయ నిపుణులు, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు దీనిలో పాల్గొన్నారు. రైతుల ఆదాయం పెంపొందించేందుకు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సిద్ధం గా ఉన్నారని అల్దాస్ జానయ్య అన్నారు. అందుకు అవసరం అయిన సాంకేతిక అంశాల ని సూచించే నోడల్ ఏజెన్సీ బాధ్యత ని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అప్పగించారన్నారు. అందుకే భాగస్వాముల అభిప్రాయాలు స్వీకరించేందుకు ఈ సదస్సుని నిర్వహిస్తున్నట్లు జానయ్య తెలిపారు. ప్రకృతి వనరులని పరిరక్షిస్తూనే రైతుల ఆదాయం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విధానాల తో పాటు అనేక ఇతర కారణాల వల్ల వరి విస్తీర్ణం బాగా పెరిగిందన్నారు. అవసరాలకి మించి పెరిగిన వరి ఉత్పత్తి కొనుగోలు, నిల్వల వల్ల సవాళ్ళు ఎదురవు తున్నాయని జానయ్య అభిప్రాయపడ్డారు. అదే సమయం లో ప్రభుత్వమే పూర్తి పంటల కొనుగోలు బాధ్యత తీసుకోవడం వల్ల మార్కెట్ లో ఔత్సాహిక వ్యాపారస్తులు మరియు ఎగుమతి దారులు మార్కెట్ లో భాగస్వాములయ్యే అవకాశాలు తగ్గాయని అదే విధంగా మొత్తం ఉత్పత్తి ప్రభుత్వమే కొనుగోలు చేయడం వల్ల మార్కెట్ లో సరఫరా తగ్గడం వల్ల వినియోగదారులకి బియ్యం ధరలు పెరుగుతున్నాయని జానయ్య అభిప్రాయపడ్డారు. రైతులకు,వినియోగ దారులకి ఆశించిన స్థాయి లో ప్రయోజనం కలగడం లేదని అన్నారు. ఈ అభిప్రాయం తో రైతు సంఘాల నాయకులు ఏకీభవించారు. ప్రస్తుత విధానాల్లో మార్పు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. అందుకే ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇచ్చి రైతులు పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు,నూనె గింజలు పండించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. అదే విధంగా వరి సహా అన్ని పంటలకి సంబందించి విలువ జోడింపు, ఉప ఉత్పత్తుల తయారీ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం పూర్తి స్థాయి కొనుగోలు దారులా కాకుండా ఒక పక్కా నియంత్రణ వ్యవస్థ ని ఏర్పాటు చేసి కొనుగోళ్ళు సాఫీలా జరిగేలా చూడాలని జానయ్య సూచించారు. అప్పుడే రైతులకు మేలు జరుగుతుందన్నారు. రైతులకు ఆదాయ భద్రత కలిపించే మార్గాలు పై ఇంకా విస్తృత స్థాయి లో చర్చలు, సంప్రదింపులు జరిపి ప్రభుత్వానికి ఒక సమగ్ర నివేదిక సమర్పిస్తామని అల్దాస్ జానయ్య తెలిపారు. వ్యవసాయ రంగ నిపుణులు అరిబండి ప్రసాద్ రావు, రైతు సంఘాల ప్రతినిధులు సారంపల్లి మల్లారెడ్డి, జయపాల్ రెడ్డి, సాగర్, నరేంద్ర రెడ్డి, రైతులు లింగయ్య, చంద్రశేఖర్, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.